యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
**TELUGU FORTNIGHTLY**
**REGD. NEWS PAPER**

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 22
ఎడిటర్ : వై.కనకరాజు
2016 జులై 1-15
పేజీలు : 8

PUBLISHED FROM **VISAKHAPATNAM**
CHRISTAVANAADU WhatsApp : 8333012184


ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

**యు.పి.ఎఫ్.**
ఆదివారపు సాయంకాల ఆరాధన
**ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్**
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్


వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.

బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★




ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★

**దేవుడైన యెహోవా కరుణా వాత్సల్యములు గలవాడును, శాంతమూర్తియు, అత్యంత కృపగలవాడు... ★**

ప్రపంచ చరిత్రలో నేటివరకు శాంతమూర్తులుగా పేరెన్నికగన్న వారు అతి తక్కువగానే కనబడుతున్నారనేది వాస్తవదూరం కాదు. కొందరు తమ బ్రతుకులలో ముందు చెడ్డవారుగా కనబడినను తరువాత కాలంలో శాంతమూర్తులుగా జీవించినట్లు చరిత్రలో చూడగలం. శాంతమూర్తులుగా లోకాన ఎందరు గుర్తింపబడినను వారందరిలోను శాంతమూర్తిగా మన ప్రభువైన యేసుక్రీస్తుదొక ప్రత్యేక శైలిగా గుర్తించవచ్చు. ఒక వ్యక్తిని ఎవరైనా శాంతమూర్తిగా గుర్తించాలంటే ఆ వ్యక్తిలో ఎన్నో ప్రత్యేకతలు కనబడాలి. అయినను లోకులచే శాంతమూర్తిగా గుర్తింపబడుట కష్టం. మన ప్రభువైన యేసుక్రీస్తును శాంతమూర్తియని నిరూపించు లేఖనాలను బైబిలునందు చూస్తూ తెలుసుకుందాం. మొదట్లోనే బైబిలు వచనాన్ని చదవారు.ఆ వచనం దేవునికి వర్తిస్తుందంటే ఆస్తికులకు అభ్యంతరం ఉండదు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తుకు కూడా ఆ లేఖనం వర్తిస్తుందని మనం నమ్ముతాం. కాబట్టి ఆయన శాంతమూర్తియని తెలియజేస్తుంటాం. ఆ అంశాలకు సంబంధించిన లేఖనాలను ధ్యానిస్తూ సాగుదాం! అంతకుముందే మనుష్యులు శాంతమూర్తులుగా ఎప్పుడు గుర్తించబడతారన్నది కాస్త ఎరుగుదాం. అందుకు ఎన్నో విషయాలు ఆలోచించాలి.


2



విషం ఒక్కసారే చంపుతుంది.
అజ్ఞానం మనిషిని
జన్మ జన్మకు చంపుతుంది.
**- పరిపూర్ణానంద,**
కాకినాడ



మానవత్వం నీలో కనబడితే -
నీలో ఉన్న దైవత్వాన్ని
గమనించగలరు
**- ప్రొ. శామ్ కుమార్**
విశాఖపట్నం.



తెగిపోయేటప్పుడు దారం బలం
తెలుస్తుంది. విడిపోయేటప్పుడు
బంధం విలువ తెలుస్తుంది
**- పవన్ కళ్యాణ్,** 'అత్తారింటికి దారేది' చిత్రంలో

**సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి**
**సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం**

## ఆకాశ ధాన్యం

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం **రూ. 350/-** మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




**SBI : T. Prabhu Kiran**
**A/c No : 352 7888 0828**
**(Old MLA Qrts Branch,Hyderabad)**

వివరాలకు :
**09502828025**

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్**
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.



**స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో**

## వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

# కాఫీ మరకలు పోవాలంటే...




❑ మన దుస్తుల మీద కాఫీ మరకలు పడితే..... వెంటనే నీటిధార కిందిపెట్టి కాఫీ వదిలేవరకు శుభ్రం చేసి ఆరవేయాలి. ఆ తర్వాత మామూలుగా ఉతక వచ్చు.

❑ ఒక్కోసారి బయట తీసుకొనే కాఫీ దుస్తులమీద పడినట్లయితే..... ముందుగా తడి క్లాత్‌తో కాని, పేపర్ టవల్‌ను తడిచేసి కాని తుడవాలి. ఒకసారి తుడిచి వదిలేయకుండా ఆ క్లాత్ పిండేసి మళ్లీ నీటితో తడుపుతూ కాఫీ తాలూకు అవశేషాలు పూర్తిగా పోయే వరకు తుడవాలి.

## 'క్రైస్తవనాడు' కార్యాలయం అడ్రసు మారింది!

'క్రైస్తవనాడు' పేపరు కార్యాలయ చిరునామ మారింది. అతి త్వరలో సొంత కార్యాలయం ఏర్పాటు జరిగేట్లు పాఠకులు తమ తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని కోరుతున్నాం - ఎడిటర్

'క్రైస్తవనాడు', **13-237**, అంబేద్కర్ నగర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్,
టిఐసి పాయింట్ దరి, ఆరిలోవ, విశాఖపట్నం - **530 040.**

**13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040**

## Living Word Theological College

**College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.**
**Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.**

Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
**Join now**
**Hurry Up...!! Limited Seats Available..!!**
**Register before its too late..!!**

Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)

**Course Duration :**
**2 Years (Residential)**
**Eligibility :**
**S. S. C Pass, Intermediate and Above.**

For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433

***Our specialities :***
***Highly qualified & experienced professors***
***Homely Atmosphere,***
***On field training, fully equipped Library***


For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313

# ఇది నిజం కాదా?!

ఏ మిషనరీ లేక పాస్టరు... విదేశీయులతో మీటింగులు లేక గెట్‌టుగెదర్ లాంటివి పెట్టారంటే చాలు క్రొత్త కార్లు, బిల్డింగులు, స్థలాలు, లేక అధునాతన గృహోపకరణాలు కొన్నట్లే! అలా కాకుంటే విదేశాలు వీరెళ్లొచ్చినా చాలు...! పై చెప్పబడినవన్నీ కొన్నట్లే? ఇలా అనేకమంది విశ్వాసులు తెలుగు రాష్ట్రాలంతటా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ప్రియపాఠకులూ! మీ ప్రాంతాల్లో అలాంటి వారిని గురించి మీకు తెలిస్తే వెంటనే మాకు తెలియజేయండి. సేవకు ఇవ్వబడిన సొమ్ముతో సొంతాస్తులు కూర్చుకొంటూ విలాసాలు వెలగబెట్టుట సేవకాదని వారికి గుర్తు చేద్దాం. తద్వారా వారు మార్పు చెందాలి. సేవ బలపడాలి, అనేకుల అవసరాలు తీరి బాగుపడాలి. మన ప్రభువైన యేసుక్రీస్తు మహిమ పర్చబడాలి. మనందరికి ఆశీర్వాదకారణమదే కావాలి. ఏమంటారు? ఔనంటే వెంటనే అట్టివారి వివరాలు ఫోన్, ఎస్ఎమ్మెస్, ఈమెయిల్ ద్వారా తెలియజేయండి. ప్రభువు మనకు తోడు - బ్రదర్ వైకెయార్.

2 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 జులై 2016

ఎవరినైనా ఇంకొకరు కొంత బాధిస్తే భరించగలరు. కొంత విమర్శను తట్టుకోగలరు. కొంత దూషణను సహించగలరు. ఈ విధంగా ప్రవర్తిస్తే సహించేంత శాంతము ఎందరికి ఉంటుంది? ఆలోచించాలి!




బాధించుటను, విమర్శించుటను, దూషించుటను అతిగా అనుభవించినను శాంతముగా భరించిన వ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. చరిత్రలో అనేకుల జీవితాలను మనం విశ్లేషిస్తే యేసుక్రీస్తు జీవితం ఎంతో భిన్నంగా కనబడ్తుంది. ఎవరూ అనుభవించనటు వంటివెన్నో శ్రమలు ఆయన బ్రతుకుకాలంలో అనుభవించారు. అయినా ఎవరినీ ఏమీ అనని శాంతవర్తనునిగా బైబిలు నందు ఆయన కనబడతారు. ఎవరైనా పొగడ్తలను ఎక్కువగా ఇష్టపడతారు. ఆ పొగడ్తలు కూడా అతి అయితే ఖండించగలగాలి. అలా ఖండిచలేని మనోదౌర్భల్యం వారిని నలుగురిలో నగుబాటుకు లోనుగావిస్తుంది.

యేసుక్రీస్తు యొద్దకు దయ్యము పట్టిన ఒక మూగవానిని తీసుకొని కొందరు వచ్చారు. ఆయన వానిని బాగు చేశారు. దీన్ని చూసిన ఆనాడు అక్కడున్న జనసమూహములు ఆశ్చర్యపడితే పరిసయ్యుల తెగవారు మాత్రం ఆయనకు వ్యతిరేకులయ్యారు. దయ్యములకు అధిపతియని అందు కారణంగానే ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడని యేసును గురించి అన్నారు.

ఈ సంగతి బైబిల్లో చదవగలం. యేసు చేసినది ఒక గొప్ప ఉపకారం. అయినా దెయ్యాలకు అధిపతియని ఆయనకు వారు పేరుపెట్టారు. మనమే అటువంటి పనిచేస్తే ఎవరైనా మనల్ని అలా అంటే ఊరుకుంటామా? ఆలోచించండి! ఆయన 'శాంతమూర్తి' కాబట్టే ఊరుకున్నారు.

అలాగే సువార్తా ప్రయాణంలో కానాను స్త్రీ యేసుక్రీస్తు యొద్దకు వచ్చి తన కుమార్తెకు పట్టిన దయ్యాన్ని వదిలించమని వేడుకుంది. తన కుమార్తె బహుబాధపడుచున్నదనీ విన్నవించింది. ఆయన ఆమెతో ఒక మాట కూడా మాట్లాడలేదు. ఆయన శిష్యులు ఈమె మన వెంట వస్తూ గోల చేస్తుంది కాబట్టి ఈమెను పంపివేయాలని చెప్పారు. ఆయన దేవునిచే ఇశ్రాయేలు యొద్దకే పంపబడ్డారని నిరంతరము జ్ఞాపకముంచుకొన్నవారు కాబట్టి కానాను స్త్రీతో ఏమీ మాట్లాడలేదు. ఆవిధంగా ఆమెయెడల శాంతము చూపి లేఖనాలలో గల దేవుని మనస్సును గౌరవించారు. అయినను కానాను స్త్రీ ఆయనకు మ్రొక్కి మరల మరల అడుగుచుండగా తన శిష్యులు విసిగినట్లు ఆయన విసుగలేదు. అమ్మా నీ విశ్వాసము గొప్పది అన్నారు. నీవు కోరినట్టే నీకు జరుగుతుందని చెప్పారు. ఆ క్షణంలోనే ఆమె కుమార్తె బాగుపడినట్లు బైబిలునందు వ్రాయబడింది.

ఆయన వెనుకనున్న శిష్యులు విసిగినను, ఆయన విసుకక ఆమె కుమార్తెను స్వస్థపరిచారు. కేకలు వేస్తూ విసిగించినామెను మన ప్రభువైన యేసు అమ్మా అని పిలిచారు. ఆయన ఎంత గొప్ప 'శాంతమూర్తో'!

యూదులు విశ్రాంతి దినమున ఏ పనీచేయని ఆచారము గలవారిగా బైబిలు నందు కనబడతారు. ప్రభువైన యేసుక్రీస్తు కూడా యూదులే. విశ్రాంతి దినాన యేసు అప్పటికి 38 సంవత్సరముల నుండి వ్యాధితో బాధపడుచున్న ఒకని స్వస్థపరిచారు. అది విశ్రాంతి దినమగుటవల్ల ఆచారములకు విలువచ్చే యూదులు దాన్ని తప్పుగా భావించారు. స్వస్థపడిన వాడు యేసునుగూర్చి, ఆయన తనకు చేసిన మేలును గూర్చి చెప్పసాగెను. ఇందు నిమిత్తమై వారందరును యేసును హింసించారు. అయినను యేసు తన శాంతమును వారికి చూపి 'శాంతమూర్తి'గా తన్ను తాను బయల్పరచుకొన్నారు. వారాయనను హింసిస్తే ఆయనేమో దేవుని కార్యాలను గూర్చి వారికి వివరించారు.

విశ్రాంతి దినాన పని చేయుట తప్పుకాదని నిరూపించుటకు ఆయన తన తండ్రియైన దేవుని గూర్చి బయల్పరచారు. దేవుడు పనిచేయుచున్నారని, ఆలాగుననే కూమారుడైన నేనును పనిచేస్తున్నానని తెలియజేశారు. చిరాకుపడినట్లుగాని, వారిపై కోపపడినట్లుగాని బైబిల్లో దీని గురించి చూడలేము.

పుట్టు గ్రుడ్డియైనవానిని, ఆయన బాగుచేసి చూపునిచ్చారు. ఆ గ్రుడ్డివాడు బిక్షగాడు. ఈ విషయమై షరామామూలుగానే పరిసయ్యుల తెగవారు యేసును దూషించారు. యేసుతోపాటు ఈసారి ఆ బిక్షగాన్ని కూడా దూషించారు. గ్రుడ్డివాని సాక్ష్యం బలంగా ఉండుట వల్ల ఆయన్ను వారేమి అనలేకపోయారు. గ్రుడ్డివాన్ని మాత్రం నీవు కేవలము పాపివై పుట్టినవాడివన్నారు. యేసు కూడా పాపియని మేమెరుగుదుము అని అన్నారు.

అయినను ప్రభువు వారినేమి అనలేదు. దేవుడు తనకప్పగించిన కార్యములను సంపూర్తిచేయుటకై మున్ముందుకెళ్ళినట్లు చదువగలం. ఆయనెల్లప్పుడు దేవుని కార్యాలయందే ఆసక్తి కనబర్చుచు వారందరియెడల 'శాంతమూర్తి'గా అగుపడెను.

సిలువలో ఉన్నప్పుడైతే ఆయనకు ఇరువైపుల ఉన్న దొంగలు సహితం ఆయనను దూషించారు. అయినాసరే వారిలో ఒకని ఆయన రక్షించినట్లు చూస్తాం. రక్షణ ప్రసాదించి తనతోపాటు పరదైసులో ఉండే భాగ్యాన్ని కూడా అనుగ్రహించినట్లు చూస్తాం. అంతటి శాంతమెవ్వరికి సొంతం? మన ప్రభువైన క్రీస్తుయేసుకు తప్ప!.

సిలువకు ముందు ముండ్ల కిరీటము అల్లి ఆయనకు పెట్టి యూదులరాజా, నీకు శుభమని చెప్పి ఆయనకు వందనము చేసారు. రెల్లుతో ఆయన తలమీద కొట్టారు. ఆయన మీద ఉమ్మి వేసారు. మోకాళ్ళుని ఆయనకు నమస్కరించి అపహసించారు. ఆయనను ఎన్నో విధాలుగా అపహసించినా ఆయన శాంతమే కనబర్చి మాబోటి వారిచే 'శాంతమూర్తి' అన్పించుకున్నారు.

యేసును సిలువ వేస్తున్నప్పుడు సిలువేసిన వారందరిని గూర్చి తండ్రియైన దేవునిని 'తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక క్షమించుమని' ఆయన వేడుకున్నారు. వారింకా యేసునుగూర్చి మాట్లాడుతూ, ఎందరినో రక్షించెను తన్నుతాను రక్షించుకొనలేడా అని అపహసించారు. నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనమని గేలి చేసారు. వారెన్ని విధాలుగా తనను అపహసించినా గేలిచేసినా ఆయన వారిని గూర్చి ప్రార్థించారు. ఆలోచిస్తే ఇది మనుష్యులకు సంభ్రమాశ్చర్యం కలిగించక మానదు. యేసు ఇంత గొప్ప 'శాంతమూర్తా' అని గ్రహించకమానరు.

బైబిలు చరిత్రకు సాక్షి. ప్రపంచానికి సంబంధించిన తొలి సంభవాల నుంచి కూడా అందరికి సులువుగా తెలిపేదే బైబిలని ప్రకటించుట దేవునిలో మనకాశీర్వాదం. బైబిలు చదివి, గ్రహించిన వారికి ఆ సంగతి సులువుగానే అవగాహనౌతుంది. అట్టి చారిత్రక గ్రంథంగా పరిగణింపబడు బైబిలునందు క్రీస్తును 'శాంతమూర్తి'గా ఘనపర్చుటకు ఇటువంటి వివరణలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్నిటిని మీ ముందుకు తీసుకొచ్చాం. 'క్రైస్తవనాడు' పేపరు కొరకు ప్రార్థించుడి.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్**

# విశ్వాసి – విధేయత



**వివేకవతి.జో.**
**అధ్యక్షులు**
**తెలుగు బాప్టిస్ట్ సంఘం**
**నెల్లిమర్ల**

**ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.** (హెబ్రీ5:8)

యేసు సర్వమానవాళికి విమోచన మార్గం చూపడానికి తన మహిమను వదలి ఇహలోకంలో అవతరించాడు. మనలను శాపంనుండి విమోచించడానికి తాను బలి పశువుగామారి. విమోచనా కార్యక్రమాన్ని పూర్తిచేసాడు. వినమ్రతతో ప్రతివిషయంలోను తండ్రి చిత్తాన్ని అన్వేషించాడు, లోబడుటను మనకునేర్పాడు. దేవుని కుమారునిగా మనలను పాపవిముక్తులనుగజేసి విమోచన గావించాడు. అంతేకాని ఆయన దేవుని కుమారుడిగ కావడానికి కాదు. మనల్నిలోబడమని మనపై వత్తిడిని కలుగజేయడు. లోబడడం, లోబడపోవడం అనేది మన అంతరాత్మపై ఆధారపడి ఉంటుంది. మన దైనదిన జీవితంలో మనం ఇతరులకు లోబడవలసి అనేక సందర్భాలు ఎదురౌతాయి. అప్పుడే మన విధేయత వెల్లడౌతుంది. అయితే ఆయనయందు మన జీవం దాచిపెట్టబడియున్నది. ఆసత్యాన్ని ఆయన కృపాసహితమైన మూర్తి మంత్వాన్ని గ్రహించినపుడు యేసు విధేయతకు మారుపేరని నిజస్వరూపం ఆయనలో ఉందనే నిగూఢమైన భావాన్ని గ్రహించగలుగుతాం. అప్పుడు ఆయన చూపిన విధేయత మన అవిధేయతను గుర్తు చేస్తుంది. ఆయన చూపిన కృప మన హృదయాంతరాళము లోనికి చొచ్చుకొని పోతుంది. అప్పుడు మనంతట మనమే ఆయన ఆధిపత్యానికి లోబడాలనే హృదయ స్పందనకు లోనౌతాము. మన విధేయత వలన ఎదుటి వారికి చైతన్యం రావాలి. అదే నిజ విశ్వాసిలోని వినమ్రత. మన దైనందిన కార్యక్రమాల్లో చిన్న చిన్న విషయాల్లో మనం అహంతో విఱ్ఱవీగుతుంటాం. ఆ అహమే శుద్ధాత్మని కాపుదలకు అడ్డుబండగా తయారవుతుంది. బలహీనులుగా నిస్సహాయులుగా తయారు చేస్తుంది. అలా అని 'శుద్ధాత్ముడు' మనలను అర్ధాంతరంగా వదలి అంతర్ధానమైపోడు. అదే తండ్రి, తనయ, శుద్ధాత్ములోని అన్యోన్యత. అంతటి మహద్భాగ్యము మన చెంతనే ఉంది. అనుదినం ఆయన పాదాల చెంత చేరి మన అంతరంగం స్వభావాల్ని ఆయన ముందర పరచుకొని శుద్ధిచేసుకోవాలి. ఆయన తన వెలుగులో మన అంతరాత్మను పరిశోదించి చూస్తాడు. తన కృపను విస్తరింప జేస్తాడు. "నీవువెళ్లి నీ సహోదరునితో సమాధానపడు" అన్న ప్రభుని వాక్కు మనలో ప్రేరేపణకల్గిస్తుంది. అదే మనం సమాధానపడడానికి నాందిపల్కుతుంది. ప్రభువుకు మనం చూపించే విధేయత అదే. అప్పుడు మనం ఆనందంగా ఉండగల్గుతాము. మన విధేయత క్రీస్తు ప్రేమను వెల్లడి చేసేదిగా చిగురించి వృద్ధిపొందాలని ప్రభుని వేడుకొందాం అనునిత్యం.

# చిన్నపిల్లలు – దేవునిప్రేమ

**అప్పుడు ఆయన వారిమీద చేతులుంచి ప్రార్థన చేయవలెనని కొందరు చిన్న పిల్లలను ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. ఆయన శిష్యులు, తీసుకొని వచ్చిన వారిని గద్దింపగా యేసు– చిన్నపిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటివారిదని వారితో చెప్పి వారిమీద చేతులుంచి, అక్కడనుంచి లేచిపోయెను.** (మత్తయి19:13).

పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఏం చేయాలి? మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలి. మరి వారి మనస్సు వికసించాలంటే? మెదడు చురుగ్గా ఉండాలంటే ఏం చేయాలి? భక్తి భావాన్ని బాల్యంనుంచీ వారికి అలవరచాలి. అది ఇంట్లోనే కాదు చర్చిలో జరిగే సండేస్కూల్‌లో కూడా చేయాలి.

ఎందుకంటే ఈ ప్రపంచం యావత్తు ఒకే మూలంపై ఆధారపడి ఉంది. ఆ మూలమే దేవుడు. దేవుడున్నాడు అనే భావన పిల్లలకే కాదు, పెద్దలకు కొండంత బలానిస్తుంది. అందుకే కుటుంబ ప్రార్థనలోను, సండేస్కూల్లోను పిల్లలచేత ప్రార్థన చేయించాలి.

తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుంచే అలవరచవలసిన మంచి లక్షణాలలో భక్తి ఒకటి నిద్రలేవగానే మోకాళ్లుని దేవునికి ప్రార్థించడం చేస్తే వారితో పాపభీతి, పశ్చాత్తాపం, నీతి, నిజాయితీ, సుశిక్షణ ఏకాగ్రత అలవాటవుతాయి. పిల్లలకు అలవాటు చేయవలసిన మంచి లక్షణాలతో ఇటీవల ప్రార్థనకూడా ఒక అంశంగా భావిస్తున్నారు మనస్తత్వవేత్తలు. పిల్లలకు క్లాసులో చేయించే క్లాస్ వర్కు ఇంటివద్ద చేయించే హోమ్‌వర్కు వారికి భారంగా ఉండకుండా ఉండాలంటే రోజూ కొద్దిసేపు ప్రార్థన చేయడం మంచిదని వారు సూచిస్తున్నారు. ఏదైనా తప్పు చేస్తున్నప్పుడు దేవుడు దానిని చూస్తున్నాడనే భావనలో ఆ తప్పు చేయకుండా ఉంటారు. అదే విధంగా మానవసేవే మాధవసేవ అనే భావనను పిల్లల్లో చిన్నతనం నుంచే నాటుకునేలా చేయాలి. ఫలితంగా సాటివారు ఏదైనా ఆపదలో నున్నప్పుడు వారికి చేతనైన సాయం చేయడాన్ని అలవరచుకుంటారు. అలా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అంటే దేవునికి సేవచేసినట్లే నన్న నమ్మకం కలిగించాలి.



**పి.ఇమ్మానుయేలు,**
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

రోజూ కాసేపు ప్రార్థన చేయడంవలన వారిలో ఏకాగ్రత క్రమశిక్షణ, సమయపాలన, శుచి, శుభ్రత వంటి మంచి లక్షణాలు అలవడతాయి. పిల్లల మనస్సు అద్దంలాంటిది. మనం ఏది చేస్తామో దానిని పిల్లలు అనుకరిస్తారు. అందువల్ల తల్లిదండ్రులుగా ముందు మనం మంచి అలవాట్లను నేర్చుకొని వాటిని ఆచరిస్తుంటే పిల్లలు వాటినే అనుకరిస్తారు.

క్రమ పద్ధతిలో చేసిన ప్రార్థనవల్ల ధారణశక్తి అంటే మెమోరీ పవర్ పెరుగుతుంది. ప్రార్థన తరువాత పాడే పాటలలోని శబ్ధతరంగాలు పాజిటివ్ ఎనర్జీస్ పిల్లల మెదడున చేరి వారితో అనుకూల దృక్పధం ఏర్పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యం ప్రార్థన చేసే పెదవులకన్నా సాయంచేసే చేతులుమిన్న అని మదర్ థెరెస్సా సూక్తివాని అంతరార్థాన్ని వారికి వివరించాలి. ఎదుటి వారు సాయంకోసం అలమటిస్తుంటే మనకళ్లు మూసుకొని ప్రార్థనచేస్తూ కూర్చోవడం భక్తి అనిపించుకోదు. వారికి చేతనైన సాయం చేయాలి. అప్పుడే దేవుడు సంతోషిస్తాడనే విషయాన్ని పిల్లలకు తెలియచెప్పాలి. అప్పుడే భక్తికి అర్థం. పరమార్థం.

## లోకోక్తులు

❖ తలుపుతీస్తే పంజరంలో చిలుక ఎగిరిపోతుంది. తొమ్మిది తలుపులు తీసి ఉన్న శరీరంలో చిలుక ఏ క్షణంలోనైనా ఎగిరిపోవచ్చని జ్ఞానంతో మనిషి ప్రవర్తించాలి. ❖ ఆదర్శం నిలుపుకోలేని మనిషి అభివృద్ధి సాధించలేరు. ❖ తప్పు చేశారని ప్రతి ఒక్కరినీ ద్వేషిస్తూపోతే తుదకు ప్రేమించడానికి ఎవరూ మిగలరు. ❖ పరమాత్మ గాలిపటంలా దూరంగా ఉన్నా, భక్తి అనే దారం మన చేతిలో ఉంటే గాలిపటంలా ఆయన మన స్వాధీనంలో ఉన్నట్లే. ❖ ఏకాగ్రత మనిషి ఆలోచనలకి శక్తి నందించి, స్పష్టమైన కల్పనని చిగురింప జేస్తుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# పర్యవేక్షణ

క్రైస్తవుల్లో మరింత పెంపొందాల్సిన వాటిలో 'పర్యవేక్షణ' ఒకటి. అవును, ఇది ముమ్మాటికి నిజం. కాపర్లు నిరంతరం విశ్వాసుల కుటుంబాల స్థితిగతులను పర్యవేక్షించాలి. వాటి బాగుకై అహర్నిశలు శ్రమించాలి. అలా లేనివారెవరూ 'కాపర్లు' అనబడరు. వారు విశ్వాసులపై ఆధారపడి ఆయాచితంగా బ్రతికేస్తున్న వాళ్లే. అలాగే విశ్వాసులూ కాపర్లపై పర్యవేక్షణ కలిగుండాలి. అలాగే మా బోటి రచయితలు, పత్రికాధిపతుల రచనలపైనే కాదుగాని వారి బ్రతుకులెలా ఉన్నాయన్న దానిపై పర్యవేక్షణ మీరు కలిగుండాలి. మీరిస్తున్నవి ఎలా సద్వినియోగ మౌతున్నాయో చూడాలి. దుర్వినియోగమైతే నిలబెట్టి ప్రశ్నించాలి. సమాజానికి తెలపాలి. బ్రతుకులను బట్టబయలు చేయాలి. ఎవరికీ భయపడాల్సింది లేదు. ఎవర్నీ ఏమీ అనరాదు, దేవుడే చూచుకొంటాడన్న ధురాభిప్రాయం అనేకులు కలిగున్నారు. అట్టి అభిప్రాయం ఎవరూ కలిగుండరాదు. అది సాతాను తంత్రం. వాడు ఇట్టి అనేక అభిప్రాయాలను క్రైస్తవుల్లో జొప్పించాడు. అందువల్ల 'ఏది దేవుని మాట, మరేది సాతాను బాట' అన్న సంగతులెరుగుటకు అందరూ ప్రాముఖ్యతనివ్వాలి. దేవుని మాట – రక్షిస్తుంది, మహిమ పరుస్తుంది, తుదకు పరలోకానికి చేరుస్తుంది. సాతాను బాట తప్పులను చేయిస్తుంది. అవి చేసే వారిని ఖండించకుండా వారికి బుద్ధిచెప్పకుండా ఇతరులను నిరోధిస్తుంది. ఎలాగంటే.. అది మీపని కాదు, దేవుడే చూచుకొంటాడని నమ్మబలుకుతుంది. తద్వారా అందర్నీ 'తన బాట'లో నడుపుకొనేందుకే ప్రయత్నిస్తుంది. తుదకు ఇక్కడ జీవితాన్ని కష్టాలు, కన్నీళ్లమయం చేస్తుంది. 'కుటుంబ సాక్ష్యాలను' నాశనం చేస్తుంది. తుదకు నరకానికి చేరుస్తుంది. కాబట్టి 'పరలోక' 'నరలోక' సంగతులన్నిటిలో జాగరూకులై 'పర్యవేక్షణ' కలిగుండండి. జాగ్రత్త సుమా!



(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం



బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు

నేడున్న ప్రపంచంలో మేటిగా రూపింపబడిన వస్తువులు అనేకం. నేడే కాదుగాని పురాతణ కాలంలో నిర్మింపబడిన కట్టడాలు కూడా నేటికీ మేటిగా కనబడుతూ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. వాటిని నిర్మించుటకు ఎన్నో ఏళ్లు పట్టి ఉండొచ్చు. అవి ఎంతో ఖర్చుతో నిర్మించినవిగావచ్చు. వాటి నిర్మాణాలకు వాడబడినవి ఈ సృష్టిలో ఉన్న పదార్థాలేనన్నది గమనార్హం. ఎందుకంటే మనిషి నిర్మించిన ప్రతి పరికరము, భవనాలు, కట్టడాలు మొదలగునవేవైనా ఈ సృష్టిని ఆధారం చేసుకొని నిర్మించినవే. వాటిని చూచి వాటి చరిత్రను మనం తెలుసుకొనేందుకు అనేకులు వేగిరపడుట తెలిసిందే. అలా వేగిరపడుటకు కారణం, వాటిలో అనేకం మన పుట్టుకకు పూర్వం నిర్మించినవగుటన్నది సత్యదూరం కాదు. అందువల్ల వాటిని గురించి తెలుసుకొనేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. మన కాలంలోనే ఎన్నో అబ్బురపరచే నిర్మాణాలున్నాయి. వాటికోసం అంతగా శ్రద్ధ చూపం. ఇది సహజం. ఉదాహరణకు ప్రపంచంలోనే అతి ఎత్తైన భవనం దుబాయిలో నిర్మించబడింది. దాని గురించి అంతగా ఆలోచిస్తున్నారా? దాని గొప్పతనాన్ని గుర్తుంచుకుంటున్నారా? ఇందునుబట్టి మనకు ముందు తరాల్లో జరిగే వాటిని గురించి తెలుసుకొనుటకు అధికమక్కువ చూపుతామన్నది నిర్వివాదం. పూర్వం నిర్మించిన అనేక కట్టడాలను గూర్చి పాఠ్యాంశాలుగానో, లేక అక్షరరూపంగానో చదువుతూనే ఉన్నాం. ఆ నిర్మాణాలను నిర్మించింది మనిషేనన్నది మనకు తెలుసు. మరి మనిషిని నిర్మించింది ఎవరు? మనిషి జీవించాలంటే ప్రాణం ఉండాలి, ఆ ప్రాణం రక్తం రూపంలో శరీరంలో ప్రయాణించాలి, అలా ప్రయాణించాలంటే అవయవాలతో కూడుకున్న దేహం ఉండాలి. దానికి సాక్ష్యం మనిషి రూపం. మనిషి నిర్మాణమే ఈ లోకంలో సంభ్రమాశ్చర్యాలకు నిలయం. మనిషి ఆవిర్భవించినది మొదలుకొని నేటివరకున్న వారిని ఇంతమందని లెక్కించలేం. ఏ జీవులను గూర్చి చెప్పలేం. ఒకసారి ఆలోచించండి. నేడున్న జనాభాయే రోజురోజుకో సంఖ్య మారుతుంది. మరి నాటినుండి నేటివరకు నిర్మింపబడిన వారిసంఖ్యను ఎలా లెక్కించగలము? అసాధ్యం. ఇంతమందిని నిర్మిస్తున్నది ఎవరు? దేనినైనా నిర్మించాలంటే దానిని నిర్మించుటకు ఎవరోఒకరు ఉండాలి కదా. దానంతటదే నిర్మింపబడదు గదా. మరి మనిషిని నిర్మిస్తున్నది ఎవరు?

ఇప్పుడున్న కాలంలో టి.వి.లను పోలిన టి.విలు, సెల్‌ఫోన్లు పోలిన సెల్‌ఫోన్‌లు ఇలా ప్రతి వస్తువుకు డూప్ తయారవుతుంది. అలాగే మనిషికి కూడా డూప్‌ను చేయగలమా? ఎందుకంటే నేడున్న సైన్స్ పరిజ్ఞానం మనిషి చేతివ్రేలి ముద్రలే కాదుగాని పెదవులమీద ఉన్న గీతలు కూడా ఒకరికొకరివి కలవవని చెబుతుంది. దీన్నిబట్టి ప్రతి మనిషి నూతన సృష్టి. ఒక క్రొత్త నిర్మాణము మరియు క్రొత్త రూపం. ఇది ఎలా సాధ్యం. మనం ఒక వెయ్యిమందికి పేర్లు పెట్టమంటే ఎక్కడో ఒకచోట వచ్చిన పేరే మరోసారి వచ్చేస్తుంది. అలాంటిది సృష్టి ఆరంభంనుంచి నేటి వరకు ఉన్న మనుష్యులకు పెదవులపై ఉన్న గీతలు కూడా కలవకుండా నిర్మిస్తున్నది ఎవరు? ఇలా నిర్మించేది దేవుడేనని ఆధ్యాత్మికులు ఘంటాపథంగా చెబుతారు. మనుష్యులను నిర్మించుటకు గల కారణం.. దేవునిది అద్వితీయ రూపం. అందువల్ల ఆయనను పోలి ఎవరి రూపం ఉండదు. కాబట్టి ఆయన మనుష్యులను కూడా ఒకరిరూపం ఇంకొకరికి కలవకుండా నిర్మించారు, నిర్మిస్తున్నారు, నిర్మిస్తూనే ఉంటారు. లోకానికి దేవుడు ఒక్కడే. అలాగే మనిష్యుల్లో కూడా ఎవరికి వారే అద్వితీయులు. ఇందునుబట్టైనా మనం 'లోకంలో' ఒక్కరము కాదు 'లోకానికే' ఒక్కరమని గమనించాలి. ఇది గ్రహించక అనేకులు తమ జీవితాలను అర్థంతరంగా ఆర్పేసుకుంటున్నారు. కొంతమంది వ్యర్థంగా జీవిస్తున్నారు. మరికొందరు ఎలా జీవించాలో తెలుసుకోలేకపోతున్నారు. దేవునికి అనుకూలంగా జీవిస్తే ఆయన మహిమతో మనల్ని నింపుతారన్నది బైబిలు ఇచ్చిన భరోసా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

4
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 జులై 2016

# యాత్రికుని ప్రయాణం



బిషప్.ఎం.ఎ.పాల్

మానవ జీవితం వికసించిన పువ్వువంటిదని, నీటి బుడగ వంటిదని, నీడలాంటిదని ఒక కథను పోలినదని, అది ఒక యాత్ర అని రకరకాలుగా చెప్పుకోవడం మనము వింటూ ఉంటాము; నిజమే. అయితే ఈ భూమిమీద పుట్టిన ప్రతి మానవుడు ఒక దినాన చేరవేసిన గమ్యాన్ని సృష్టికర్త నిర్ణయించాడు. అదే జీవముగల దేవుని నివాసస్థలమైన "సీయోను". అదే నిత్యరాజ్యం. కొందరు యాత్ర ప్రారంభించి వైఫల్యం చెందుతున్నారు. కారణము ఏమిటంటే దేవుడు తమకు సిద్ధపరచిన గమ్యమును గూర్చి తెలియకపోవుట, తెలిసినా దానిని గూర్చిన నిరీక్షణ లేకపోవుటయే.

పరిశుద్ధ గ్రంథములో ఒక వ్యక్తి 120వ కీర్తనలో యాత్ర ప్రారంభించి 134వ కీర్తనలో స్తుతి ఆరాధన యోధుడైన దావీదును జ్ఞాపకం చేసుకుంటున్నాడు. అతని యాత్ర ప్రారంభ దినాలలో తాను కేదారు గుడారములలో నివసించానని చెప్పుచున్నాడు.

**"అయ్యో, నేను మెషెకులో పరదేశినై యున్నాను. కేదారు గుడారముల యొద్ద కాపురమున్నాను. కలహప్రియునియొద్ద నేను చిరకాలము నివసించినవాడను. నేను కోరునది సమాధానమే. అయినను మాట నా నోట వచ్చినతోడనే వారు యుద్ధమునకు సిద్ధమగుదురు"** (కీర్తన 120:5,6,7).

కేదారు నివాసులు ఇష్మాయేలు సంతానము. వారు యుద్ధ కాంక్ష కలిగినవారు. సమాధానము కోరుకొనని జనాంగము. వారితో ఈ యాత్రికుని ప్రయాణం ప్రారంభంలో ఆనందముగా ఉన్నప్పటికీ చివరికి చేదు అనుభవాన్ని మిగిల్చింది. అతడు దుష్టసహవాసము వలన చాలా వేదన అనుభవించాడు. అతనికి కలిగిన నిందలు, అవమానాలు, అతనిలో దీనత్వము కలుగజేసాయి. కనుకనే యాత్రికుని దర్శనం మారినది. అతడు ఓ క్రొత్త సమూహమును చూచి వారితో సాంగత్యము చేసాడు. ఆ సమూహపు ప్రభావము వలన కొండలవైపు కన్నులెత్తాడు; క్షేమము నెమ్మది కొరకు పైనున్న వాటిని వెదకుట ప్రారంభించాడు. **దేవుని వలననే తనకు సహాయము దొరుకునని గుర్తించాడు.** కీర్తన 121:2

స్నేహితులారా! దేవునిని ఆరాధించు ఒక సమూహము యాత్రికుని జీవితాన్ని ప్రభావితం చేసినప్పుడు మానవాళి కొరకు పవిత్రమైన రక్తాన్ని చిందించిన యేసు క్రీస్తును రక్షకునిగా కలిగిన మనము ఎందరి జీవితాలను ప్రభావితం చేయగలమో ఆలోచించండి.

**"దేవుని మందిరమునకు జనులు వెళ్ళుదుమని చెప్పినప్పుడు అతడు బహుగా సంతోషించాడు"** (కీర్తన 122:1). అప్పటివరకు సృష్టికర్తకు బదులుగా సృష్టాన్ని పూజించిన యాత్రికుడు సృష్టికర్తను ఎరిగిన తరువాత తన జీవితపు గురిని, గమ్యాన్ని గుర్తించాడు.

**"యెహోవా సీయోనును ఏర్పరచుకొని యున్నాడు. తనకు నివాసస్థలముగా దానిని కోరుకొనియున్నాడు. ఇది నేను కోరిన స్థానము, ఇది నిత్యము నాకు విశ్రమ స్థానముగా నుండును. ఇక్కడనే నేను నివసించెదను. దాని ఆహారమును నేను నిండారులుగా దీవించెదను. దానిలోని బీదలను ఆహారముతో తృప్తిపరచెదను"** (కీర్తన 132:13,14,15).

ఈ దినాలలో అనేకులు చుక్కానిలేని నావవలె గమ్యము లేనివారై తరుగుతూ ఉంటారు. మరికొందరు పరలోక రాజ్యములో చేరు మార్గము తెలిసిన అది మా భక్తి మార్గము కాదు అంటారు. గమ్యము లేనివారైనా, దేవుడు సిద్ధపరచిన స్థలమునకు చేర్చు యాత్ర చేయని వారెవరైనా అగ్ని గుండములో ప్రవేశింపక తప్పదు. అది సాతాను అతని అనుచరులకు సిద్ధపరచిన స్థలము. అక్కడికి చేరిన తరువాత పశ్చాత్తాపపడినా ప్రయో జనం ఉండదు. ధనవంతుడు లాజరు చరిత్ర మీకు తెలియనిది కాదు కదా! యాత్రికుడు విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము గాని, యాకోబు గాని, ఇస్సాకును గాని జ్ఞాపకము చేసుకొనక దావీదును జ్ఞాపకం చేసుకుంటున్నాడు. ఎందుకు?

**1. దావీదు యొక్క సమర్పణా జీవితం :**

**"యెహోవా, దావీదునకు కలిగిన బాధలన్నిటిని అతని పక్షమున జ్ఞాపకము చేసికొనుము. అతడు యెహోవాతో ప్రమాణపూర్వకముగా మాట యిచ్చి, యాకోబు యొక్క బలిష్ఠునికి మ్రొక్కుబడి చేసెను. ఎట్లనగా యెహోవాకు నేనొక స్థలము చూచువరకు యాకోబు యొక్క బలిష్ఠునికి ఒక నివాసస్థలము నేను చూచువరకు నా వాసస్థానమైన గుడారములో నేను ప్రవేశింపను, నేను పరుండు మంచము మీదికెక్కను. నా కన్నులకు నిద్రరానియ్యను. నా కన్ను రెప్పలకు కునికిపాటు రానియ్యననెను"** (కీర్తన 132:1-5).

పై వాక్యము దేవుని యెడల దావీదునకు గల ప్రేమను, అతని యథార్థ వ్రాదయంవంంనం తెలియజేయుచున్నది. దేవునికి గుడారము నిర్మింపబడునంత వరకు తన సుఖాన్నంతటిని త్యాగం చేయుటకు సిద్ధపడిన వ్యక్తి దావీదు. **'నన్ను ఘనపరచువానినే నేను ఘనపరుస్తారు'** అని సెలవిచ్చిన దేవుడు తనను ఎంతగానో ఆ ంా ది ం చ ం హృదయముగల గొఱ్ఱెలకాపరియైన దావీదును ఇశ్రాయేలీయులకు మహారాజుగా చేసాడు. దావీదు దేవుని సాక్ష్యపు గుడారపు విషయమై ఎంత శ్రద్ధ కలిగియున్నాడో ఇశ్రాయేలీయుల చరిత్రను వివరించిన స్తెఫెను మాటలలో గమనించగలము. **"సాక్ష్యపు గుడారము దావీదు దినముల వరకు ఉండెను. అతడు దేవుని దయను పొందెను"** (అపో. 7:4,5). దేవుడు చూపిన మాదిరి చొప్పున మోషేచేత తయారుచేయబడిన సాక్ష్యపు గుడారము యెహోవా నివాసస్థలమని, ఆయన మహిమ ఎల్లప్పుడు ఆ గుడారముపై ఉన్నదని గుర్తించిన దావీదు, దాని విషయమై మిక్కిలి శ్రద్ధను కనుబరిచాడు. కనుకనే అతడు దేవుని దయను పొందాడు.

ఈ రోజుల్లో అనేకులు సేవ చేయుచున్నాము అంటున్నారు కానీ, సేవ ఎలా చేస్తున్నారు అనునది ప్రాముఖ్యం. దేవుని చిత్తానుసారమైన సేవ మిమ్మును మాత్రమే గాక మీ ద్వారా అనేకులలో శుభప్రథమైన నిరీక్షణ కలుగజేసి, దేవుని దయను పొందుటకు యోగ్యులుగా చేసి, నిత్యరాజ్యమునకు చేర్చగలదు. దైవజనుడైన మోషే దేవునియొద్దనుండి ధర్మశాస్త్రమును పొందినవాడు; దేవునితో ముఖాముఖిగా మాట్లాడినవాడు. అంతటి దైవజనుడు ఒకరోజున ప్రజలయెదుట దేవుని నామమును పరిశు ద్ధపరచలేకపోయాడు. అంతే! లక్షలకొలది ఇశ్రాయేలీయులను వాగ్దానదేశమునకు నడిపించుటకు నాయకునిగా ఎన్నుకొనబడిన మోషే ఆ దేశములో ప్రవేశించకుండానే తనయాత్రను ముగించవలసి వచ్చినది. దేవునిని ఘనపరచని సేవ ముగింపు ఈలాగే ఉంటుంది.

ప్రియులారా! సేవాజీవితంలో దేవునిని ఘనపరచే హృదయం, ఆయన కొరకు సమస్తఉను నష్టముగా, పెంటతో సమముగా ఎంచుకొనే మనస్సు కలిగియుండాలి. అప్పుడే ఆయన చిత్తానుసారమైన సేవ చేయగలము. లోకాన్ని, సేవను మిళితం చేస్తే చివరకు గమ్యాన్ని చేరలేం. కొందరు రక్షింపబడినప్పుడే గమ్యాన్ని చేరినట్లుగా భావిస్తారు. అది పొరపాటు. రక్షణ అనునది ఒక వ్యక్తి మార్పు చెందాడు అనుటకు ఒక ప్రాథమిక అనుభవం మాత్రమే. ఆ తరువాత అతడు సజీవయాగముగా తనను దేవునికి సమర్పించుకొనుట ద్వారా పరిశుద్ధపరచబడి, పరిశుద్ధాత్మ అనుభవములో అంతము వరకు కొనసాగినప్పుడు మహిమలో చేర్చబడతాడు. ఇది కడవరి రక్షణ. ఇది ప్రతీ విశ్వాసి గమ్యమైయుండాలి.

దావీదు యెహోవాకు నివాసస్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని దేవునితో నిబంధన చేసాడు. అయితే దేవుడు దావీదు హృదయాన్ని, సమర్పణను, త్యాగమును తనపట్ల ప్రేమను యెరిగినవాడై ప్రవక్తను పంపి **"నీ కుమారుని ద్వారా నాకు ఒక మందిరము కట్టబడుతుంది. నీ కుమారునికి నేను తండ్రిగా ఉంటాను"** అని వాగ్దానం చేసాడు **(2 సమూయేలు 7:14).** ఇది దావీదు జీవితంలో ఒక గొప్ప అనుభవం. తండ్రి దేవుని కొరకు తన సుఖాన్ని త్యాగం చేయుటకు సిద్ధపడినప్పుడు దేవుడు అతని కుమారునిగా తండ్రిగా నేనుంటానని వాగ్దానం చేస్తున్నాడు. ప్రియులారా! ఈ అనుభవములో ప్రతి విశ్వాసి, సేవకుడు నడిపించబడాలని నా ఆకాంక్ష.

2. దావీదు తండ్రి స్వభావమును ప్రత్యక్షపరచాడు :

దావీదు కుమారుడైన అబ్షాలోము రాజ్యకాంక్ష కలిగి తండ్రికి విరోధముగా ప్రవర్తించినందున దావీదు సింహాసనం విడిచి పారిపోయాడు. ఆ సమయములో ప్రతి ఒక్కరూ దావీదును కుమారునితో యుద్ధమునకు ప్రేరేపించిన వారే. కానీ అతడు తన కుమారుని హతము చేయుము అని సైనికులకు సెలవియ్యకపోగా, నన్నుబట్టి అబ్షాలోము యెడల దయచూపుము అని బ్రతిమిలాడుట గమనించండి. తన వేదనకు, కన్నీటికి, అవమానానికి కారకుడు కుమారుడే అయినప్పటికి దావీదు తన కుమారుని నాశనాన్ని కోరుకోలేదు. నిజమైన తండ్రి తన పిల్లల నాశనాన్ని కరుకోడు. మరియు వారిమీద ఆధాదపడడు; వారి కొరకు తానే సంపాదించి పెడతాడు. వారి కొరకు తనకున్న ద్రవ్యమును వ్యపరచుటకు సిద్ధపడతాడు; **ఇది తండ్రి స్వభావము.** ఈలాంటి మనస్సు కలిగినవారు నేటి క్రైస్తవ సంఘానికి చాలా అవసరం.

అపోస్తలుడైన పౌలు కొరింథి సంఘానికి ఇలా వ్రాయుచున్నాడు. **"నాకు కలిగినది యావత్తు మీ ఆత్మల కొరకు బహుసంతోషముగా వ్యపరచెదనని; నన్ను నేను వ్యయపరచుకొందును"** అని అంటున్నాడు **(2 కొరింథి 12:15)**. సేవకులు సంఘానికి కాపరులు. వారు తండ్రి మనస్సు కలిగినవారుగా ఉన్నప్పుడు ఆ సంఘములోని పిల్లలు పోషింపబడి, సిద్ధపరచిన గమ్యాన్ని చేరుకోగలరు.

**3. శ్రమల ద్వారా విధేయత నేర్చుకున్నాడు :**

గొఱ్ఱెల కాపరి అయిన దావీదు ఫిలిష్తీయుడైన గొల్యాతును సంహరించాడు. ఆ తదుపరి రాజైన సౌలు తనకు, తన సైన్యానికి చేసిన మేలుకు ప్రతిగా దావీదుకు కీడు చేయనుద్దేశించాడు. నిర్నిమిత్తముగా దావీదును తరిమాడు అతనికి కొండలలో అరణ్యములలో తిరుగవలసిన పరిస్థితి ఏర్పడినది. ఓ చోట శత్రువుల బారినుండి తప్పించుకోవడానికి వెఱ్ఱివానివలె ప్రవర్తించాడు. అతడు శ్రమల కొలిమిలో కాల్చబడ్డాడు. ఒక రోజున తనకున్న సమస్తాన్ని పోగొట్టుకొని, శక్తిలేనంతగా ఏడ్చాడు. అయితే దావీదు జీవితంలో ఒక గొప్ప విశేషమేమంటే – అతడు అన్ని సందర్భాలలో తన గురిని యెహోవా మీద నిలిపాడు; ఆయన యొద్దనే విచారణ చేసాడు. ఆయనయందు భయభక్తులు గలవారికి ఏ మేలు కొదువలేదు అని విశ్వాసముతో చెప్పగలిగాడు. శోధింపబడిన దావీదు సువర్ణముగా మార్చబడ్డాడు. తన శ్రమానుభవములో దేవుడు తనకు తోడుగా వున్నాడని గుర్తించాడు. నా దేవునికి నివాస స్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని ప్రమాణము చేసాడు.

ప్రియులారా! శ్రమలు – దీనత్వమును, విధేయతను నేర్పుతాయి. **ప్రభువైన యేసుక్రీస్తు శ్రమల ద్వారా విధేయతను నేర్చుకున్నాడు** (హెబ్రీ 5:8). మనము శ్రమలనుభవించి దేవుని రాజ్యములో చేరవలసియున్నది అని దేవుని వాక్యం చెప్పుచున్నది. యేసుక్రీస్తును రక్షకునిగా కలిగిన మన జీవితాల ద్వారా అనేకులకు క్రీస్తు ప్రేమను ప్రత్యక్షపరచాలి. నిరీక్షణ లేని ప్రతి ఒక్కరిలో నినీక్షణ కలుగజేయాలి. దావీదు వెళ్ళిన అనుభవాలే యాత్రికుడు దావీదును జ్ఞాపకం చేసుకోవడానికి ప్రధాన కారణం. ఈ అనుభవాలు మనము గురిని చేరుటకు ఉపయోగపడు సాధనాలు.

పాఠకులారా! దావీదు నిర్మించాలని తీర్మానించుకున్నది దేవుని మందిరం; అది భూసంబంధమైనది. క్రొత్త నిబంధన కాలములో నివసించుచున్న మనము దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నామని అపోస్తలుడైన పౌలు సెలవిచ్చుచున్నాడు (ఎఫెసీ 2:19-22). **"తన యెడల యథార్థ హృదయము కలవారి కొరకు యెహోవా కనుదృష్టి లోకమంతటట సంచారము చేయుచున్నది"** కనుక మనము యాత్రికుని వలె యథార్థ హృదయము కలవారమై, దావీదు వలె దేవుని దయను పొంది, ఆయనకిష్టానుసారమైన వారిగా జీవించాలని నా ప్రార్థన.

**దావీదు యెహోవాకు నివాసస్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని దేవునితో నిబంధన చేసాడు. అయితే దేవుడు దావీదు హృదయాన్ని, సమర్పణను, త్యాగమును తనపట్ల ప్రేమను యెరిగినవాడై ప్రవక్తను పంపి "నీ కుమారుని ద్వారా నాకు ఒక మందిరము కట్టబడుతుంది. నీ కుమారునికి నేను తండ్రిగా ఉంటాను" అని వాగ్దానం చేసాడు.**




**జూలై 1**

❖ క్రీ.శ. 1852లో దేశంలో పోస్టల్ స్టాంపుల వినియోగం సింధ్ ప్రాంతంలో మొదలైంది.

❖ క్రీ.శ. 1964లో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ) స్థాపన.

**జూలై 3**

❖ క్రీ.శ. 1928లో ప్రపంచంలోనే మొదటిసారిగా లండన్‌లో టీవీప్రసారాలు రంగుల్లో ప్రసారమయ్యాయి.

**జూలై 4**

❖ క్రీ.శ. 1776లో బ్రిటన్ సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా జార్జివాషింగ్టన్ నాయకత్వంలో పోరాడిన అమెరికన్లు స్వాతంత్ర్యం సంపాదించుకున్నారు.

❖ క్రీ.శ. 1897లో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జననం.

**జూలై 5**

❖ క్రీ.శ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యాన్నిచ్చే విషయమై రూపొందించిన బిల్లు బ్రిటన్ పార్లమెంటులో చర్చకు వచ్చింది.

❖ క్రీ.శ. 2005లో మువ్వన్నెల జెండాను ఒంటిపై ధరించేందుకు ఉన్న నిబంధనలను ఎత్తివేస్తూ కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

**జూలై 6**

❖ క్రీ.శ. 1885లో కుక్కకాటుకు లూయూపాశ్చర్ మందు(యాంటీరేబిస్ వ్యాక్సిన్) కనుగొన్నారు. పశువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులను జోనసెస్ వ్యాధులంటారు. అలా సంక్రమించే రేబిస్‌ను అరికట్టేందుకు పాశ్చర్ వ్యాక్సిన్ కనుగొన్న సందర్భంగా ఈ రోజును 'వరల్డ్ జోనసెస్ డే' గా జరుపుకొంటారు.

**జూలై 8**

❖ క్రీ.శ. 1497లో భారతదేశానికి సముద్ర మార్గం కనిపెట్టేందుకు పోర్చుగల్ నావికుడు వాస్కోడగామా నాలుగు నౌకలతో లిస్బన్ రేవు నుంచి బయలుదేరాడు.

# నరకానికి పోయేదెవరు?!

❑ క్రైస్తవులనిపించుకుంటున్నవారు లేక నామకార్ధ క్రైస్తవులు!!

❑ వాక్యము ఎరిగిన వారి విశ్లేషణే ఇది!

**ఇందు మీకేమైనా సందేహాలు, ప్రశ్నలుంటే 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి వ్రాయండి. మీరు వ్రాసిందానిపై తదుపరి విశ్లేషణ లేఖనాన్నిబట్టి ఇవ్వగలం.**

ఆశ్చర్యపోకండి! పైన మీరు చదివింది సరిగ్గానే అచ్చయింది. అక్షరదోషాలేం లేవు. అందుకు ఆధారమేంటి అన్న ప్రశ్న మీలో ఆలోచనను రేపాలి. అందుకు బైబిలును పరిశోధించాలి. దైవోద్దేశాలను ఎరగాలి. ఆచరణలో చూపాలి. ఇక వివరణలోకెళ్దాం...

ప్రభువు మనకప్పగించిన పని.. 'సువార్త' చేయమని. సువార్త చేస్తూ వెళ్తుంటే సూచకక్రియలు వెంబడిస్తాయన్నది దేవుని వాగ్దానం. దాన్నే మరచి అనేకులు 'స్వస్థతా వరం' కలిగినవారిగా మహత్కార్యములను చేసేవారిగా, అద్భుతాలను చేసేవారిగా, దెయ్యాలను వెళ్లగొట్టేవారిగా, ప్రవచనాలు చెప్పేవారిగా తమ్మును తామే కనబర్చుకొనేందుకు తెగ ప్రయాసపడ్తున్నారు. వీరిని నమ్మిన అనేకమంది దేవునికంటే వీరినే ఎక్కువగా ఆరాధిస్తున్నారు. వారేం చెబితే అదే వీరికి శిరోధార్యమన్నట్లుగా ప్రవర్తిస్తుంటారు. వీరంతా దైవోగ్రతకు పాత్రులై తుదకు నశిస్తారంటున్నారు బైబిలు పండితులు. తాము ఏం చేస్తామని ప్రగల్భాలు పలుకుతారో అవే వారి నెత్తిపై వస్తున్నాయి. అవే వారిని శాపానికి గురిచేస్తుంటాయి. వాటివల్లనే తమ దేహాలకు, తుదకు ఆత్మలకు అంతుపట్టని రోగాలతో నశించి'పోతున్నారు' నరకాగ్నికి. అందుక్కారణం? ఈ వాక్యాలే అంటున్నారు.

**ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. 'ఆ దినమందు' 'అనేకులు' నన్ను చూచి – ప్రభువా, ప్రభువా, 'మేము' నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు – నేను మిమ్మును 'ఎన్నడును' ఎరుగను; 'అక్రమము' చేయువారలారా, 'నా యొద్దనుండి పొండని' వారితో చెప్పుదును. కాబట్టి యీ నా 'మాటలు విని' 'వాటిచొప్పున' 'చేయు'**

## చాకిరేవు

-ఎడిటర్

**ప్రతివాడు బండమీదతన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును.** ★

ఆశ్చర్యం కల్గుతుందా లేదా? పై వాక్యాలను విశ్లేషించి చూద్దాం. అనేకులకు తెలియని సంగతులు మనకు తెలుస్తాయి. అవే మనల్ని రక్షిస్తాయి. మహిమ నుంచి అధిక మహిమకు తీసుకెళ్తాయి. రండి, సవివరంగా వాక్యాలను గ్రహించుకుంటూ మున్ముందుకెళ్దాం...

యేసుని ప్రభువా అని పిలుచువారెవరు? ఆయన్ను అంగీకరించువారే కదా! అంటే క్రైస్తవులు. క్రీస్తుని అనుసరించువారే క్రైస్తవులు. ఆయనమాట వినాలి. దాన్ని తమ బ్రతుకుల్లో ఆచరణలో చూపాలి. అంతకుమించి చేసేవారందరూ వేషధారకులేగాని క్రైస్తవులు కారు. సమాజంలో క్రైస్తవులనిపించుకునేందుకే ప్రాముఖ్యాన్నిస్తారు అట్టివారు. అందువల్ల మనం క్రైస్తవులమా? లేక క్రైస్తవులనిపించుకుంటూ క్రీస్తు మాటలను పెడచెవిన పెడుతున్న వారమా అన్నదిఎవరికి వారే సరిచూచుకొనుటమేలు.

వాక్యంలో... యేసుని వారు ప్రభువా, ప్రభువా అంటున్నారు. ఏమేం చేసారో అవన్నీ నీ నామముననే చేసామని యేసుకే చెబుతున్నారు.. కాని, ఆయనేం చెప్పారో గ్రహించలేదు. గ్రహిస్తే మొదట్లో మీరు చదివిన సువార్త చేయమన్న 'పని'వారు చేసుండేవారు. సువార్త ప్రకటించుట విడిచారు. వీరికిష్టమైనట్లు.. స్వస్థతలు చేసారంటున్నారు. ప్రవచించామంటున్నారు. అద్భుతాలు చేసామంటున్నారు. దెయ్యాలను వెళ్లగొట్టామంటున్నారు. అవన్నీ ప్రభువే వీరిని చేయమన్నట్లు ప్రభువుతోనే చెబుతున్నట్లు పై వాక్యం ద్వారా మనకు అర్ధమౌతుంది. ఇది దేవుడు చెప్పిందీకాదు, దేవుని దృష్టిలో 'క్రమమూ' కాదు. లేఖనాలను ఎరుగక వారు పొరబడుట వల్ల జరిగిన అక్రమం. తద్వారా లేఖనాలను వారతిక్రమించారని సుళువుగా గ్రహించగలం. మరి క్రమమేంటి? క్రమమంటే.. కేవలం సువార్త ప్రకటించుటే! వారు చేసినవన్నీ ఆయన చేయమని చెప్పలేదు. వాటివల్ల శరీరానికి మేలు జరగొచ్చునేమోగాని 'ఆత్మకు' ఏ మేలూ ఒనగూడదు. దేవుడు ఆత్మల రక్షణ కొరకు సువార్తను నియమించారు. తద్వారా మాత్రమే సూచక క్రియలైనా, స్వస్థతలైనా జరుగుతాయని బైబిల్లో చూడగలం. అలాగే దేవుని అనగా వాక్యాన్ని ప్రేమించేవారికి అన్నీ సమకూడి జరుగుతాయని బైబిలు ఖండితంగా చెబుతుంది. సువార్త వల్ల ఆత్మ రక్షించబడుతుందని వాక్యం చెబుతుంది. ఆత్మ రక్షించబడితే శరీరం దానిచే నడుపబడుతుంది. ప్రభువును మహిమపరుస్తుంది. తుదకు ఆత్మ పరలోకానికి చేరుతుంది. అందుకోసమే ప్రభువు వచ్చారు. ఈ ప్రాముఖ్యమైన సంగతిని మరచారు కాబట్టే ప్రభువు వారిని అక్రమము చేయువారలారా అని గద్దిస్తున్నారు. గద్దించడమే కాదు, నేను మిమ్మల్ని 'ఎన్నడును' ఎరుగనంటున్నారు. అంటే వారి జీవితాంతం వరకు ప్రభువు దృష్టిలో పడే కనీస క్రియ ఏదీ చేయలేదన్నమాట. అందుకే ప్రభువు 'ఎన్నడును' అని వ్రాయించారు. అంతేగాక నా యొద్దనుండి పొండనివారిని అంటున్నారు. ఆయన దగ్గర లేకుంటే ఎక్కడికి వెళ్తారు? నరకానికేగా! అట్టి వారందరూ నరకాగ్నికి పాత్రులేనని వాక్యం నిర్ద్వందంగా చెబుతుంది. జాగ్రత్త సుమా! మరేంచేయాలి? అదీ ప్రభువు అక్కడే చెప్పారు.

ఆయన చెప్పినది వినాలి. దాన్ని ఆచరణలో చూపాలి. అట్టి వారే క్రీస్తు అనే బండ మీద తమ ఇళ్లు కట్టుకున్నవారని లేఖనం చెబుతుంది. 'క్రైస్తవనాడు' పాఠకులందరూ లేఖనాలను గౌరవిస్తారనే నా నమ్మిక. యేసు మాటలే నిత్యజీవం. అది మరువకండెన్నడూ! ఎవరేం చెప్పినా వినండి. అవి లేఖనాలకు అనుకూలంగా ఉన్నవా లేవాయని సరిచూడండి. మీరు తప్పక మేలు పొందగలగడమే గాక మరనేకులకు మేలు చేయ సమర్ధులౌతారు. మనకట్టి స్థితినిచ్చిన 'దేవునికి స్తోత్రము'.

నరకానికి పోయేది లేఖనాలను అతిక్రమించే 'క్రైస్తవ వేషధారులే'. క్రైస్తవులు ఇక్కడ తమ యాత్రానంతరం తిరిగి కన్పించేది పరదైసులోనే. అదీ ప్రభువు రాకడకు మునుపే ఈ లోకంలో మన యాత్ర ముగిస్తే. ముగించకమునుపే ప్రభువు వస్తే 'క్రైస్తవులు' కన్పించేది 'పరలోకంలోనే'. అట్టి స్థితికి మనల్ని చేరుస్తున్న యేసుక్రీస్తు ద్వారా మనందరి పరలోకపు తండ్రియైన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా.

## లోకోక్తులు

**❁ నిజాయితీగల సేవలో నుండియే అధికారం పుట్టుకు వస్తుంది - గాంధీజీ**

**❁ ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కాని కోర్కెలను ఎప్పటికీ తీర్చలేదు -గాంధీజీ.**

**❁ అనంతములైన రెండు కాలాల మధ్య తళుక్కున మెరిసే కాంతి కిరణమే జీవితం -కార్లయిల్**


**❁ ఉత్తమమైన విద్య అంటే సమాచారాన్ని అందించడం కాదు. పరిసరాలకు అనుగుణంగా జీవించేలా చేయటం -రవీంద్రనాథ్ ఠాగూర్.**

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ ప్రపంచంలోని అతి వెడల్పైన రోడ్డుగా గిన్నిస్ బుక్ ఎక్కింది బ్రెజిల్‌లోని మాన్యుమెంటల్ యాక్సిస్. దీని వెడల్పు ఎంతంటే 160 కార్లు పక్కపక్కనే ప్రయాణించగలవు.



❖ ఈజిప్ట్‌లో 3000 ఏళ్ల క్రితం మనిషి సగటు ఆయుష్షు 30 ఏళ్లే. అందుకు దేవతల శాపమే కారణం అనుకునేవారు.

❖ మస్కిటో రిపెల్లెంట్స్ ఎలా పనిచేస్తాయంటే దోమలలోని వాసనపీల్చే శక్తిని నశింప చేస్తాయి. అందువల్ల వాటికి మనుషులు ఎక్కడున్నారో తెలియదు.



❖ ఒక ఆవు తన జీవితకాలంలో సుమారు 20వేల గ్లాసుల పాలు ఇస్తుంది.

❖ ఇథియోపియాలోని జాంజిబార్ ప్రాంతాన్ని ఆక్రమించుకునేందుకు బ్రిటన్ 1896లో జరిపిన యుద్ధం 38 నిమిషాల్లోనే ముగిసిందట. చరిత్రలో ఇదే అతి తక్కువ సమయంలో ముగిసిన యుద్ధం.




వాల్ డిస్నీ రూపొందించిన మౌస్ కార్టూన్ క్యారెక్టర్‌కు ఆయన పెట్టిన పేరు 'మార్టి మర్ మౌస్'. దాన్ని 'మిక్కీమౌస్'గా మార్చిన ఘనత ఆయన భార్యది.

❖ గ్యాలన్ సముద్రపు నీటి నుంచి 115 గ్రాముల ఉప్పుని సేకరించవచ్చు.


❖ ప్రపంచంలోని గాలి మరలన్నీ క్లాక్‌వైజ్ తిరుగుతాయి. కాని ఐర్లాండులో ఆంటీ క్లాక్‌వైజ్(కుడినుంచి ఎడమకు) తిరుగుతాయి.

అంటార్కిటికా ఖండంలో ఇప్పటి వరకు నమోదైన గరిష్ట ఉష్ణోగ్రత -16 డిగ్రీల సెల్సియస్.





సినిమాల్లో డైనోసార్లు వివిధ రంగుల్లో కనిపిస్తాయి. నిజానికి వాటి రంగు ఏమిటో ఇంకా నిర్ధారించలేదు.



ఒంటెకు 3 పొరలుగా కను రెప్పలు ఉంటాయి. ఇసుక తుఫానులప్పుడు రక్షణకు ఇవి ఉపయోగపడతాయి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1-15 జులై 2016



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దేవునికో భాష?

**బైబిలు నేర్చుకోండి.. నేర్పండి! దుర్భోధలు మానండి.. ఖండించండి!!**

లోకంలో క్రైస్తవులనబడుతున్న వారిలో బైబిలును మాత్రం చదివి గ్రహించువారు అత్యల్పంగానే కన్పడతారు. అందువల్లే సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. ఎవడి బుర్రలోకి వచ్చింది వాడికే కరెక్టు. అలా బ్రతికేస్తుంటారు. దేవుని ఉద్దేశ్యమేంటో గ్రహించేవారే దేవుని ఇతరులకు చెప్పగలరు. దేవుని కార్యాలు చేయగలరు. అంతేగాని తమ బుర్రలోకి వచ్చిందే దేవుని ఉద్దేశ్యమనుకున్నవారు దౌర్భాగ్యులు. అట్టివారిలో విదేశీయులు, స్వదేశీయులూ ఉన్నారు. దేవుని ఉద్దేశ్యాన్ని లేఖనాల ప్రకారం గమనించని విదేశీయుల్లోనే ఈ దౌర్భాగ్యపు జాఢ్యం ఎక్కువ. వారిచ్చే 'డబ్బుతో' ఇక్కడ 'సేవలు' వెలగబెడ్తున్నవారికి ఆ జాఢ్యం బాగా వంటపడుతుంది. వారే వీరికి దైవాలు! వారు చెప్పింది తప్పని తెలిసినా అడిగే దమ్ము ఇక్కడ సేవలు చేస్తున్నామంటూ 'లోకంలో' దర్పం వెలిబుచ్చుతున్న వీరికి లేదు. అందుక్కారణం కేవలం 'డబ్బు' అనుట నిర్వివాదం. అలాగని చెప్పి వీరేమి చదువు లేనివారా లేక దైవాత్మ పొందడానికి అనర్హులా? అంటే కాదనే చెప్పొచ్చు. సేవలు వెలగబెడ్తున్న వారిలో అత్యధికులు విధ్యావంతులే. వారి విద్య డబ్బులిచ్చిన దౌర్భాగ్యపు బోధకుల్ని ప్రశ్నించలేదు.. తప్పని చెప్పలేదు. అందుకు అక్షరసాక్ష్యంగా డబ్బును ప్రేమించి పరిచర్య యొక్క ఔన్నత్యాన్ని గుర్తించక చెడిపోయినట్లు బైబిల్లో 'ఇస్కరియోతు యూదా'ను గురించి దేవుడు వ్రాయించారు. అలాగే విదేశీయుల ధనప్రవాహం ఇక్కడి వారిని లొంగదీసుకుంటూనే ఉంది. అందుకు తార్కాణంగా అనేక అసంబద్ధ విషయాలు.. తప్పుడు సిద్ధాంతాలు,రాతలు ఇక్కడ సాతాను తంత్రంతో బోధించబడుతూ రాజ్యమేలుతున్నాయనుట ఆలోచించు వారికి సులువుగానే అవగతమౌతుంది. అలాంటి సిద్ధాంతాలు.. తద్వారా చెప్పబడుతున్న దుర్భోధలకు లేఖనానుసారంగా స్వస్తి చెబుతూనే ఉన్నాం. చదవండి... చదివి లేఖనాల్లో సరిచూడండి. బైబిలును ఎరిగితే ఏమొస్తుందన్న అమాయక అజ్ఞాన ఆలోచన వీడండి. బైబిలును ఎరిగిన వారే దేవునికిష్టులు. ఎందుకనగా బైబిలు ద్వారా తనను, తన కుమారుడైన యేసుక్రీస్తుని ఎరుగుతారన్నదే దేవుని ఉద్దేశ్యం. అట్టివారికే నిత్యజీవమని యేసే చెప్పారు. అందుకనుగుణంగానే దేవుని ప్రేమించువారికి అనగా పిలువబడి, వాక్యాన్ని ఎరుగుతున్న వారికి మేలుకలుగుటకై 'సమస్తము' 'సమకూడి' జరుగుతాయని దేవుడే పౌలు ద్వారా చెప్పించారు. అందుకు మా కుటుంబమూ ఓ నిదర్శనమని ఘంటాపథంగా చెప్పేందుకు దేవుడు మాకిచ్చిందే మీ చేతుల్లోనున్న 'క్రైస్తవనాడు' పేపరు. నేను కేవలం క్రీ.శ. 2004 నుంచి మాత్రమే బైబిలును చదువుట ప్రారంభించా. అది ముగియాలంటే నాకున్న ఈ చిన్న జీవితం సరిపోతుందనిపిస్తుంది. ఇది నిజం. బైబిల్ని అన్నిసార్లు చదివాను, ఇన్నిసార్లు చదివాను అని లెక్కలు చెప్పుట తగదు సుమా! చదువుట వలన ప్రయోజనం ఏముంది? అయినా తండ్రియైన దేవున్ని ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని అన్నిసార్లు చదివేయగలమా? మనకు పుట్టిన బిడ్డల మనస్సులనే సంపూర్తిగా చదవగలుగుతున్నామా? అనేక సంవత్సరాలు కాపురము చేస్తున్న భార్యభర్తలే ఒకరిని గూర్చి ఒకరు ఎంతవరకు అవగాహన చేసుకుంటు న్నారు? ఆలోచించాలి! దేవుడు ఎవరెవరికి ఎంతెంత సమయం తనయందు ఇవ్వాలో ఎరిగినవారు. మన జీవితాల్లో కూడా అంత సమయాన్నే 'ఆయన సేవచేయుటకు' ఇస్తారు. ఇంకా ఎక్కువ సమయం ఇస్తే బాగున్ను, లేక ఇప్పుడు దేవుని అంగీకరించిన సమయాని కంటే ముందే ఆయన్ని అంగీకరించియుంటే ఇంకా ఎంతో బాగుండేదని ఆలోచించరాదు. అలా అన్పించుట తప్పు. దేవుడిచ్చిన సమయం చాలు. కాబట్టి నా శరీరమందు నేను చేయగల 'ఆయన పనికి' ఈ జీవితం చాలన్నది ఆయన నిర్ణయం. అది నాకు శిరోధార్యం. అంటే క్రీ.శ. 1998కి ముందే నేను క్రీస్తుమార్గానికి వస్తే ఇంకా బాగుండునన్న ఆలోచనే నాకు రాకూడదన్నమాట! మనం పిలువబడినప్పటినుంచి ఆయన పని చేయుటయందే అత్యాసక్తి కలిగుండాలి. పాఠకులైన మీ ఆలోచనలెలా ఉన్నాయి? ఓసారి సరిచూచుకోండి. దేవుడిచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 'లోకంలో' ఆధిక్యతల కోసం వెంపర్లాటలో పడినపాట్లకు మన బ్రతుకుల్లో బైబిలు ఎరుగని గతించిన కాలమే చాలునన్నది గమనార్హం. ఇప్పటి వరకు మీరు ఓ అవగాహన కొచ్చేందుకే ఇది వ్రాసాను. ఇక అంశంలో కెళ్దామా మరి!

### దేవునికో భాష?

ఒకరు హెబ్రీభాష, మరొకరు లాటిన్, వేరొకరు గ్రీకు ఇలా ఎవరికి తోచింది లేక వారికి బోధించబడిందాన్ని వారు అమాయకులైన విశ్వాసులపై రుద్దేస్తుంటారు. ఇష్టానుసారంగా పుస్తకాలు రాసి పడేస్తుంటారు. అందుకు సహకరించేందుకు విదేశీ, స్వదేశీ లేఖనాలెరుగని పిచ్చోళ్లు ఉండనే ఉన్నారు. వారిచ్చిందాంట్లో కొంత వీరి వెర్రి పుస్తకాలకు, మిగతాదంతా వీరి విలాసాలకు. ఇదీ నేడు అనేకచోట్ల జరుగుతున్న... కన్పడుతున్న తంతు.

అసలు ఇంతకూ దేవునికి బాషంటూ ఉందా? ఉంటే మనకు అర్థమౌతుందా? దానికెన్ని అక్షరాలు? అవెలాఉంటాయి? ఇలా అనేక ప్రశ్నలను మేం అడుగుతున్నాం. ఎవరైనా లేఖనాలనుసారంగా బదులివ్వవచ్చు. దాన్నీ మేం ఏమాత్రం మార్చకుండా ప్రచురిస్తాం. అందుకు ఎట్టి రుసుము చెల్లించక్కర్లేదు. దేవునిగూర్చి లేఖనానుసారంగా వివరించు వారెవ్వరి దగ్గరా 'క్రైస్తవనాడు' ధనాన్ని ఆశించదు. రండి! మీ మీ వివరణలు పంపండి!! ప్రచురించుకొని అనేకులను మేల్కొలపండి!!!

**భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను.**

భాషలన్నవి దేవుడు ఏర్పరచినవని బైబిలు సాక్ష్యమిస్తుంది. అందువల్లే ఫలానా భాష నేను కనిపెట్టానని ఎవరూ చెప్పలేకున్నారు. ప్రపంచ భాషలు మొదట ఎవరు కనిపెట్టారు? ఎలా ప్రాచుర్యం లోకొచ్చాయన్న దానికి సరైన సమాధానం ఎవరి దగ్గరా లేదు. అది చాలా ఆశ్చర్యకారణం. అవును, దేవుడు ఆశ్చర్యకరుడు. కాబట్టే ఆయన మన యెడల చేస్తున్నవన్నీ ఆశ్చర్యంగానే అన్పిస్తాయి.. కన్పిస్తాయి. భూమిని దేశాలుగా 'పెలెగు' అనువాని దినములలో విభాగింపబడినట్లు ఆదికాండములో చూడగలం. అంతకు మునుపు భూమిపై ఒకే భాష ఉండేదని దాన్నిబట్టి అందరూ మాట్లాడేవారని గ్రహిస్తున్నాం. ఆ భాషేంటో దేవుడు బయల్పరచలేదు. దేవుడు చెప్పనిదాన్ని తగుదునమ్మా అంటూ చెప్పేవాడు మూర్ఖుడు. ఆనాడు వారిని భూమియందంతటా దేవుడు చెదరగొట్టినప్పుడు వారికి భాషలను దేవుడే ఏర్పాటు చేశారని బైబిలును బట్టి గ్రహించగలం.

**వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి 'భాషను' తారుమారుచేయుదము రండని అనుకొనెను.**

భాషలు ఏర్పరచకమునుపు ఒక భాష ఉండేదని పై వాక్య భావం. అది నాడున్నవారికి ఇవ్వబడింది. దాని ద్వారానే దేవుడు అప్పటి వారితో మాట్లాడేవారని స్పష్టంగా ఎరుగగలం. దాన్ని 'తారుమారు' చేసి అప్పటి జనాంగాన్ని భూమియందంతటా దేవుడే చెదరగొట్టారు. అది దేవుని సంకల్పం. ఆ సంకల్పానికి నెరవేర్పే ఆయా జనాంగాలకి ఆయా భాషల ఏర్పాటు.

దేవుని చిత్తప్రకారం జనులు భూమియందంతటా విస్తరించాలి. అందువల్లే విభజింపబడిన వారందరికి ఒక్కొభాషను దేవుడే ఇచ్చారు. భాషలను గూర్చి అట్టి సాక్ష్యము బైబిల్లో చూడగలుగుట మనకున్న భాగ్యము. భాషలను మనకోసం ఏర్పరచిన దేవునికి ఏ భాష ప్రీతిపాత్రమైనదో ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరికైనా బైబిల్లో చెప్పినట్లు చదివారా?

బైబిల్లోగల దేవుని మాటలకు విపరీతార్థాలు తీసే దౌర్భాగ్యులు అనేక రకాల వాదాలు చేస్తుంటారు. అట్టి వారందరూ వారు 'తమ వాదములయందు వ్యర్థులైరి' అన్న దేవుని మాటకు సాక్షులు. దౌర్భాగ్యులంటే 'భాగ్యమైన' వాక్యం లేనివారు. వాక్యం లేకుంటే మార్గం తప్పిపోతారు. దేవుని (వాక్యము) మార్గము అనుసరించక 'త్రోవ నుండి తొలగిపోయి సాతానును వెంబడించిన వారైరి' అన్న మరో దేవుని మాటను తమ బ్రతుకుల్లో తప్పక నెరవేర్చుకోగలరు. అట్టివారు సాతాను వల్ల తమ ఆధిక్యతను అప్పటికే చూపగలరేమోగాని రానురాను చెడిపోతారు. తమ సాక్ష్యలను, కుటుంబసాక్ష్యాలను పోగొట్టుకుంటారు. ఇప్పటికే ఎందరో అట్టి వారున్నారు. రాబోవు తరంలోనూ ఉంటారు. కాబట్టి ఏది 'దేవుని మాట' మరింకేది 'సాతాను బాట' అన్నది అతి జాగ్రత్తగా చూచుకోవాలి. 'సత్యవాక్యమును సరిగా విభజించి' చదవాలన్నది దేవుని ఉద్దేశం. అది గమనించండి. దేవుని వాక్యాన్ని ఎవరైనా బోధించొచ్చు. కాని ఆ బోధకు వ్యతిరేకంగా బైబిల్లో మరే వచనము ఉండరాదన్నది గమనార్హం. కొన్ని వ్యతిరేకంగా ఉన్నట్లు అన్పిస్తాయోగాని వ్యతిరేకం కావని భావించండి. సందేహమున్నా, ప్రశ్నలున్నా అడిగి తెల్సుకొనేందుకు సంకోచించకండి. యేసే ప్రశ్నలు వేస్తున్నట్లు వ్రాయబడింది. ప్రశ్నించని వానికి జవాబు తెలియదు. జవాబు తెలియని వారు ఇంకొకరికి తెలుపలేరు. దేవున్ని ఎంతగా ఎరిగితే మన బ్రతుకులు అంతగా వెలుగుతాయన్నది నిజం. ఆ వెలుగే మనకో గుర్తింపునిస్తుంది. అందుకు తగిన సమస్తాన్ని సమకూర్చే దేవున్నే మనం కలిగియున్నాం. దేవుడు పౌలుతో 'హెబ్రీభాషలో' మాట్లాడారు. అందువల్ల దేవునిది హెబ్రీ భాషంటారు మరికొందరు. అది అవగాహనా రాహిత్యమే. పౌలు హెబ్రీయుడనని చెప్పుకున్నట్లు బైబిల్లో చూడగలం. కాబట్టే దేవుడు ఆయనతో 'హెబ్రీ'లో మాట్లాడారు. దేవుడేకాదుగాని మనమైనా సరే అంతేకదా! మళయాళీలతో తెలుగు మాట్లాడతామా? తెలుగు వారితో తమిళులు వారి భాషలో మాట్లాడతారా? అలా మాట్లాడితే ఒకరి పలుకు ఒకరికి అర్థమౌతుందా? అర్థంకాదు. మనం ఇతర రాష్ట్రాల, దేశాలవారితోను మాట్లాడేటప్పుడు మనం నేర్చుకున్న భాషలను బట్టి ఇరువురుకి అర్థమయ్యేట్లున్న భాషనే పలుకుతాం. అమెరికా వాళ్లతో హిందీ మాట్లాడితే ఏం ప్రయోజనం? కంఠశోష తప్ప! అత్యధికులు రకరకాల భాషలు నేర్చుకొంటూ మాట్లాడుతున్న దినాల్లో మనముండుట మనకెంతో మేలు. బైబిల్లో విషయాలను గూర్చి జరిగే ఎటువంటి వాదాలైనా మనకు మేలు చేయాలేగాని కీడు చేయరాదన్నది గమనార్హం.

భవిష్యత్తు ఎరిగిన దేవుడు ప్రపంచంలో 'లిపి' గల భాషల్లో అత్యధిక శాతం తన గ్రంథాన్ని తర్జుమా చేయించారు. అందుకెన్నో కష్టనష్టాలను ఎందరో ఎదుర్కొన్నారు. ఆ భాషలో గల గ్రంథాన్ని తోసిరాజని మొదట్లో వ్రాయబడిన భాషల్లో రాతలే చదవాలన్న వారు దేవుని ఇష్టాన్ని వ్యతిరేకించినట్లే. అట్టివారు తర్జుమాకై అనేక కష్టనష్టాలనోర్చి దేవుని సంకల్పాన్ని నెరవేర్చిన తర్జుమాదారులను, తద్వారా దేవుని ఇష్టాన్ని తృణీకరించినట్లే సుమా!

దేవుని వాక్యము సులువుగా గ్రహించాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. అడిగిన వారందరికి ఆయాత్మను అనుగ్రహిస్తానన్నది దేవుని వాగ్దానం. ఆ వాగ్దానాన్ని పొంది జీవితాల్లో అనుభవించాలి. దైవాత్మ హృదయాల్లో నిండుతుండాలంటే మొదట హృదయంలో వాక్యానికి చోటివ్వాలి. హృదయంలో కొంతైనా ఖాళీ ఉండాలి. పనికిమాలిన బోధలు నిండి ఉంటే హృదయంలో వాక్యానికిక చోటెక్కడ? ఆలోచించాలి! నిండిపోయిన డివిడిలో మరోటి పట్టదు. కనీసం రీరైడబుల్ డివిడీలానో లేక ఫార్మాట్ చేయగల 'చిప్' లానో మన హృదయాలుండాలి. అప్పుడే తప్పుడు బోధలు తుడిచివేయొచ్చు. వాక్యానుసార బోధలు నింపుకోవచ్చు.

ఇప్పటివరకు ఇలా బోధించేసాం! ఇంకేం మారుస్తాం? మార్చితే పరువుపోతుందన్న అహంకారాన్ని వీడాలి. దేవుని వాక్యం యెడల తన్నుతాను తగ్గించుకున్న వారందరూ ధన్యులే. ఆశీర్వాదానికి అర్హులే. ఇది లేఖన సత్యం. అందులో మమ్మల్ని ఉంచి తన వాక్యంలో దినదినాభివృద్ధి చేస్తూ విజయో త్సవంతో ఊరేగిస్తూ వాక్యపు సువాసన మా ద్వారాను వెదజల్లజేస్తున్న దేవునియెడల మేమెల్లప్పుడు కృతజ్ఞులమే. దేవునియెడల మేం నేర్చుకున్నదే 'క్రైస్తవనాడు' ద్వారా మీ అందరికీ చేరవేస్తున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**భాషలను బట్టి అతిశయింపక వాటిని ఇచ్చిన దేవునిబట్టి అతిశయించుట మేలు. ప్రపంచంలో బైబిలు తర్జుమాకాని లిపిగల భాషలున్నట్లు వింటుంటాం. ఆయా భాషల్లోను బైబిలు తర్జుమా అయ్యేట్లు మన ప్రార్థనాసహకారాలందాలి. అది దేవునికి ఇష్టమైన కార్యాము. అట్టి వారముగానే మనందరం ఉండాలన్నదే మా కోరిక. మనుష్యులకివ్వబడిన భాషల్లో ఓ భాషను దేవభాషగా మార్చేందుకు, అనేకులను ఒప్పించేందుకు ప్రయాసపడుట అనవసరం. దేవుడు పలికితే యేసు చెంతనున్న వారు ఉరిమిందను కున్నారని' బైబిల్లో వ్రాయబడింది గమనిచండి. ఉరుముది ఏ భాష? ఆ భాషకు అక్షరాలేంటి? దేవునికో భాష ఉందంటూ వృథా ప్రయాసపడువారు చెప్పాలి.**

**❑ బైబిలును బైబిలుగానే చదవాలి.. గ్రహించాలి.. బోధించండి! ❑ తెలియని వాటిని ప్రశ్నించి అడిగి తెలుసుకోవాలి.. తెలుసుకున్నది తెలియని అనేకులను తెలపాలి. ❑ బోధించిన వారెవరైనా.. లోకంలో వారెంతటివారైనా బైబిల్లోగల లేఖనాలకంటే గొప్ప వారుకారన్నది గుర్తించండి. ❑ ఎవరేం చెప్పినా వినాలి.. లేఖనాల్లో వాటిని సరిచూడాలి. అట్టి వారికి దేవుడే తోడు. వారు 'లోకంలో' చిన్నవారైనా 'పరలోక కార్యాలు' చేయుటలో 'మిన్న' అయిన వారు. అందుక్కారణం... "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును (తండ్రి) , నీవు (తండ్రి) పంపిన యేసుక్రీస్తు (వాక్యము) ను 'ఎరుగుటయే' నిత్యజీవము అన్న యేసు మాటే. యేసుద్వారా పరలోక సంబంధ నిత్యజీవం పొందుచున్న వారికి ఇహ లోకంలో కొదువేంటి?**

## నా వల్ల కాదు అనొచ్చా?! : బ్రదర్ వైకెయార్

**సాధారణంగా మనలో అనేకులు తాము చేయవలసిన పనులను గూర్చి 'నా వల్ల కాదు' అనుట వింటుంటాం. దైవోద్దేశ్యంలో ఇది ఎంత మాత్రము సరికాదు. 'నన్ను బలపరచువాని బట్టియే నేను సమస్తమును చేయగలను' ★ అన్నది దేవుని మాట. ఇప్పుడు ఆలోచించండి. క్రైస్తవులెవరైనా నా వల్లకాదని అనొచ్చా? అనకూడదా? అనకూడదని మీకన్పిస్తే, మనచే అలా అనకుండా చేస్తున్న దేవునికి స్తోత్రము చెప్పండి.. మీతోబాటు మేమూ చెబుతాం.**

## లోకోక్తులు

**※ ఎప్పుడూ ఎదుటివారిని మోసం చేయాలని చూడకు, ముందు నీవే మోసపోగలవు. -స్వామీ వివేకానంద. ※ పుస్తకాలు మాత్రమే చదివితే చాలదు. వాటితోపాటు మనుష్యుల్ని కూడా చదవడం నేర్చుకో. అన్నిటి కంటే ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో -క్వారెన్. ※ నిన్నెవరూ ప్రేమించకుండా ఉన్నట్లయితే అది తప్పకుండా నీ తప్పే అని తెలుసుకో. -డా.డ్రిడ్జ్ ※ 'ప్రేమ' యుద్ధం వంటిది. మొదలుపెట్టడం చాలా సులభం. కాని ముగించడం చాలా కష్టం. -టాల్‌స్టాయ్ ※ తన ఆశలకూ శక్తి సామర్థ్యాలకూ మధ్య ఉన్న అగాధాన్ని అర్థం చేసుకున్నవాడు సుఖపడతాడు. ※ విజయాలు సాధించే వ్యక్తిగా కాదు, విలువలు తెలిసిన వ్యక్తిగా పేరు తెచ్చుకోవడం ముఖ్యం - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్.**

# హృదయములో నుండి విసర్జించవలసిన ఏడు కార్యములు

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



**'హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?'**
– యిర్మియా 17:9

హృదయము అన్నిటి కంటె మోసకరమైనది, ఘోరమైన వ్యాధి కలది. కాబట్టి హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. నీ హృదయము దేవుని వాక్యముతో నింపుకోవాలి. నీకు అవసరమైనవే నీ హృదయములో ఉంచుకొని అనవసరమైనవి, నీకు కీడు కలిగించి నీ ఆత్మీయ జీవితము పాడుచేసేవన్నీ నీ హృదయములో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నాకిమ్ము అని దేవుడు అడుగుతున్నాడు. నీ హృదయము దేవునికిస్తే పరిశుద్ధముగా ఉంటుంది. దేవునికి కాకుండా ఇంకెవరికైనా నీ హృదయమిస్తే అది నీ పతనమునకు దారి తీస్తుంది. హృదయములను పరిశోధించువాడును, అంతరింద్రియములను పరీక్షించువాడైన దేవుడు మన ప్రవర్తనను బట్టి మన క్రియల చొప్పున మనకు ప్రతిఫలమిస్తాడు గనుక నీ హృదయము పరిశుద్ధముగా కాపాడుకోవాలి.

**'నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.'** – సామెతలు 4:23

యేసు ప్రభువు శిష్యులతో నీ హృదయములోనుండి బయలు వెళ్లే విషయములే నిన్ను అపవిత్ర పరుస్తాయని బోధించాడు.

**'లోపలినుండి, అనగా మనుష్యుల హృదయము లోనుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును నరహత్యలును వ్యభిచారులును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్రపరచునని ఆయన చెప్పెను.'**
– మార్కు 7:21-23

హృదయము పాపముతో నింపబడితే చెడు విషయములు నీలోనుండి బయలుదేరి నిన్ను అపవిత్ర పరుస్తాయి. దేవుని వాక్యముతో నీ హృదయం నింపబడితే నీలోనుండి జీవధారలు బయలుదేరి అనేకులను ఆదరిస్తాయి. నీలో నున్న పాపమును తొలగించి నిన్ను పరిశుద్ధునిగా చేయడానికే పరిశుద్ధుడైన ప్రభువు సిలువలో పాపముగా వ్రేలాడాడు.

**'ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొనలేనివాడును అంతే.'**
– సామెత 25:28

**'పరాక్రమశాలికంటె దీర్ఘశాంతముగలవాడు శ్రేష్ఠుడు. పట్టణము పట్టుకొనువాని కంటె తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్ఠుడు.'** – సామెత 16:32

నీ హృదయములో ఉద్భవించే ప్రతి కోరికను నెరవేర్చుకోవాలని ఆశిస్తే ప్రాకారము లేని పట్టణము వలె అయిపోతావు. నీ మనస్సును అదుపులో ఉంచుకొని స్వాధీనపరచుకోవాలి. కొందరు, చేసిన తప్పులే మాటి మాటికి చేస్తు హృదయమును కఠినపరచుకుంటారు. వారి మనస్సాక్షి వాత వేయబడుతుంది. ఎంత పాపము చేసినా వారికి చలనముండదు. విశ్వాసి హృదయమును కఠినపరచుకోకుండా నిత్యము దైవభయము కలిగి ప్రవర్తించాలి. దేవునికి అయిష్టమైన కార్యములను హృదయములోనుండి విసర్జించాలి. దేవుని వాక్యము చదువుతున్న కొలది నీకు ఏవి కావాలో నీలోనుండి ఏవి పోవాలో గ్రహిస్తావు. ఏవి సత్యమైనవో ఏవి పవిత్రమైనవో ఏవి న్యాయమైనవో వాటి మీదే ధ్యానముంచుతావు.

**'యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయునదంతయు సఫలమగును.'** – కీర్తనలు 1:2,3

**హృదయములో నుండి విసర్జించవలసిన ఏడు కార్యములు :**

1.**'శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించాలి.'** – కొలస్సీ 2:11

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి.'** – గలతీ 5:16-21

శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటముంటుంది. ఆత్మ శరీరమునకు శరీరము ఆత్మకు విరోధముగా ఉన్నవి గనుక నీవు దేవుని రాజ్యము స్వతంత్రించుకోవాలంటే శరీరకార్యములు జయించాలి. ఉపవాసము, దేవుని వాక్యధ్యానము ప్రార్థన దేవుని బిడ్డల సహవాసములో గడిపినప్పుడు పరిశుద్ధాత్మశక్తితో నింపబడి శరీరకార్యములు జయిస్తావు. తనను అడుగువారికి నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తానని దేవుడు వాగ్దానము చేశాడు. పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు శరీరకార్యములను జయించి ఆత్మ కార్యములు జరిగించడానికి దేవుడు కృపనిస్తాడు. నిన్ను భ్రష్టత్వములో నుండి విడిపించడానికే ప్రభువు సిలువలో బలియైనాడు. ఎవడైనను క్రీస్తు యేసు నందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి సమస్తము విడచి నవీన స్వభావము ధరించుకోవాలి.

**'ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించి....'** – 1పేతురు 2:11

లోకములో నీవు దేనిని ప్రేమించినా అది గతించిపోతుంది. శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము గతిస్తాయి గాని దేవుని చిత్తము నెరవేర్చువారు నిరంతరము నిలుస్తారు. కాబట్టి పాపమును వ్యతిరేకిస్తూ శరీరకార్యములు విసర్జించి ఆత్మనియమము ననుసరించి పరిశుద్ధమార్గములో నడుస్తు నిత్యజీవము పొందుటకు ప్రయాసపడాలి.

'క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.'

**2. 'కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి.'**
– కొలస్సీ 3:8

హృదయములోనుండి పైన చెప్పబడిన కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ మీనోట బూతులు అను వాటన్నింటిని విసర్జించాలి. దేవుని బిడ్డలకు కోపము తగదు. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. కొన్ని మంచి కార్యముల కొరకు కొద్దిగా రోషము కలిగి యుండాలి గాని ఎప్పుడూ కోపగిస్తుంటే అది నీ ఆత్మీయ జీవితమును చెరిపివేస్తుంది.

**'కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము వ్యసనపడకుము అది కీడుకే కారణము.'** కీర్తనలు 37:8

కొంత మంది ఇంటివారిపై కొపముతో ఉంటారు. అది నీకు దీవెనకరము కాదు.

**'కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.'**

– ఎఫెసీ 4:26

కొందరు బూతులు మాట్లాడుతారు. అటువంటి వారు ఏలాగు దేవుని పరిశుద్ధాత్మతో నింపబడతారు? దేవుని పరిశుద్ధాత్మను దు:ఖ పరచకూడదు. క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు మీరు కలిగియుండాలి. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. నిన్నెవరైనా గాయపరిస్తే నీవు మౌనముగా ప్రార్థించాలి. సమస్తము న్యాయముగా తీర్పు తీర్చే దేవునికి నిన్ను నీవు అప్పగించుకోవాలి.

**'సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి, ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.'** – ఎఫెసీ 4:31,32

**3. 'అవమానకరమైన రహస్య కార్యములను విసర్జించాలి.'** – 2 కొరింథీ. 4:2

కొందరు బాహ్యముగా భక్తులవలె కనబడతారు గాని వారి అంతరంగములో అవమానకరమైన రహస్య కార్యములుంటాయి. వాటిని నీవు మనుష్యులకు కనబడకుండా మరుగు చేయవచ్చు గాని అగ్నిజ్వాలల వంటి నేత్రములు గలవానికి మరుగైనది ఏదీ ఉండదు. కావున నీలో అవమానకరమైన రహస్య కార్యములుంటే తొలగించుకోవాలి. విశ్వాసి జీవితము తెరచిన పుస్తకమువలె ఎవరైనా చదవడానికి వీలుగా ఉండాలి. అపో.పౌలు భక్తుడు కొరింథీ సంఘమునకు వ్రాస్తూ **'మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరేకారా?'** (2 కొరింథీ. 3:2) అని అంటాడు. భక్తుల జీవితము స్ఫటికము వలె నిర్మలముగా ఉండాలి.

**4. 'అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించాలి.'** – 1 తిమోతి 4:7

పౌలు భక్తుడు తన ఆత్మీయ కుమారుడైన తిమోతికి ఉపదేశిస్తూ అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసికోవాలని హెచ్చరిస్తున్నాడు. చాలా మంది ముచ్చట్లతో సమయమును వ్యర్థపరుస్తుంటారు. అలాంటి వారు బాగుపడరు. నీవు దేవునితో ముచ్చటించాలి. హనోకు, నోవహువంటి భక్తులు దేవునితో నడుస్తూ దేవునితో మాట్లాడేవారు. మనుష్యులతో ఎంత మాట్లాడినను ఫలమేమి ఉండదు. విస్తరమైన మాటలలో దోషముండక మానదు. కావున అపవిత్రమైన ముసలమ్మ ముచ్చట్లు విసర్జించి నీ సమయమును ప్రార్థనలో, వాక్య ధ్యానములో గడుపుతు దైవభక్తి విషయములో నిన్ను నీవే సాధకము చేసుకోవాలి.

**5. 'నేర్పులేని మూఢుల వితర్కములు జగడములను పుట్టించునని యెరిగి అట్టివాటిని విసర్జించుము.'** – 2 తిమోతి 2:23

నేర్పులేని మూఢుల వాదనలు జగడములు సృష్టిస్తాయి గనుక విశ్వాసి ప్రతి విధమైన జగడమునకు దూరముగా ఉండాలి. కలహమునకు దూరముగా నుండుట నరులకు ఘనత. జగడగొండులు లేని కార్యములు సృష్టించి అసమాధానమునకు కారణమవుతారు. అట్టివాటిని నీవు విసర్జించాలి. వివాదములు అధికము కాకమునుపే నీవు విడిచిపెట్టాలి. తనకు పట్టని జగడమును బట్టి రేగువాడు దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకున్న వాడితో సమానము. పని పాటు లేక దారినపోయే కుక్క చెవులు పట్టుకుంటే అది తప్పకుండ నిన్ను కరుస్తుంది. సాతానుడు ఈ దినములలో సంఘములలో, కుటుంబములలో కలహాలు, విభేదములు సృష్టిస్తున్నాడు. నీవు యేసుక్రీస్తును నీ హృదయములో కలిగియుంటే మూఢుల వితర్కములకు జగడములకు దూరముగా ఉంటావు.

**6. 'మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించాలి.'**
– తీతుకు 2:12

భక్తిహీనతను, దురాశలను విసర్జించాలి. దురాశ దు:ఖమునకు చేటు. దేవుడు నీకనుగ్రహించిన వాటితో తృప్తి కలిగి జీవించాలి. సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమైయుంది. సంతృప్తి లేకే అనేకులు తమ ఆశలకు హద్దులేకుండా దురాశపరులై అనేక నష్టములలోను, శోధనలలోను పడిపోతారు.

**'దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును'**
– యాకోబు 1:15

మానవునిలో భక్తిహీనత ప్రవేశించినప్పుడే దురాశ గర్భము ధరిస్తుంది. పరుల సొమ్ము మీద మనకు అధికారము లేదు. మనము మనకు కలిగిన దానితో తృప్తిగా నెమ్మదిగా జీవించాలి. దురాశ మీలో ఉంటే దానిని విసర్జించాలి.

ఒక సహోదరుడు నాతో – అమ్మా, మేము 2 సంవత్సరముల నుండి యు.పి.ఎఫ్.కు వస్తున్నాము. మేమెంతగానో దీవింపబడ్డాము. 5 సంవత్సరాల నా కుమారుడు ఒకరోజు తన తల్లితో రోడ్డుపై నడుస్తున్నప్పుడు వారి కంటే ముందు నడుస్తున్న ఒక వృద్ధుని జేబులోనుండి 500 రూపాయల నోట్ల కట్ట పడిపోయింది. నా కుమారుడు అది గమనించి వెంటనే తన తల్లితో కూడ చెప్పకుండా పరుగెత్తుకొనిపోయి ఆ డబ్బుని ఆ వృద్ధునికందించాడు. తల్లి ఆశ్చర్యపోయి, నీవు ఇది ఎక్కడ నేర్చుకున్నావని ప్రశ్నిస్తే యు.పి.ఎఫ్. సండే స్కూలులో నేర్చుకున్నాను; మనది కానిది ఏది కూడ ముట్టకూడదని నేర్పించారు అని చెప్పగానే తలిదండ్రులుగా మేమెంతో సంతోషించాము అని చెప్పాడు. నా తలిదండ్రులైన పాస్టర్ ఎ.ఎస్.మాథ్యూ గారు రేచల్ మాథ్యూగారు కూడా చిన్నప్పటి నుండి మాకిదే నేర్పించారు. దేవునికి స్తోత్రము! హల్లెలూయ!

**7. 'మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించుకొందము.'** – రోమా 13:12

పాపము చేసేవారు చీకటిని ఇష్టపడతారు, వెలుగును ద్వేషిస్తారు. మనము అంధకార క్రియలను విసర్జించి తేజస్సంబంధమైన యుద్ధోపకరణము ధరించుకోవాలి.

**'అల్లరితోకూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసములైనను పోకిరిచేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము. మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.'** – రోమా 13:13,14

యేసు ప్రభువు లోకమునకు వెలుగుగా వచ్చాడు గాని వెలుగుమయమైన ప్రభువును ద్వేషించారు, తిరస్కరించారు. వెలుగైన యేసుక్రీస్తు నీ హృదయములో ఉంటే పాపమును చీకటి క్రియలను ఖండించి వెలుగు సంబంధిగా నడుచుకోవాలి. ప్రార్థన, వాక్యము, ఉపవాసము, సిలువ ధ్యానము వంటి తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించి యథార్థ ప్రవర్తన కలిగి సత్యము ననుసరిస్తూ చీకటి క్రియలను జయించాలి.

**ప్రార్థన :** ప్రభువా, పసరు, గొంగలి, చీడపురుగులు తినివేసిన పంటను మాకు మరల అనుగ్రహిస్తానని వాగ్దానం చేశావు. పాపమును విడిచి పరిశుద్ధమైన వెలుగు మార్గములో నడుచుటకు సహాయము చేయి. పాపము నాశనమే తెస్తుంది కనుక సమస్తమైన అంధకార క్రియలు విడిచిపెట్టి వెలుగు సంబంధిగా నడుచుకుంటూ నీ ఆశీర్వాదములు పొందే కృప అనుగ్రహించుమని యేసు నామములో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.




# సత్యమేంటో తెలిపేందుకు...!

## 'క్రైస్తవనాడు' వెరువదు.. ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు.

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి? ఆలోచించాలి! అందువల్ల మనం వాక్య సారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింప జేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అంతకుముందే పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వందంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు 'లోకాన్ని' దాని ఆశలతో సంపాదించుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం. అలా సరిచేసుకున్న వారెందరో గలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికీ అభినందనలు తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుట. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను ఆ వాక్య ప్రకారం మలచుకొనుటకు ప్రయత్నించుట. అందుకు నిరంతర సహాయకులైన మన తండ్రియైన దేవుడు, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలూ దానికి తోడై మమ్మల్ని బలపరుస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము'.

–ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

### 7 దినములలో పరిశుద్ధ గ్రంథము నేర్చుకొనవచ్చు

| మొదటి దినము | రెండవ దినము | మూడవ దినము | నాలుగవ దినము | ఐదవ దినము | ఆరవ దినము | ఏడవ దినము |
|---|---|---|---|---|---|---|
| ఆది కాండము, ప్రారంభాలు | నిర్గమ కాండము, ధర్మశాస్త్రము | ప్రధాన యాజకత్వము, ప్రవక్తలు | క్రీస్తే ప్రధాన యాజకుడు | అపొస్తలుల క్రియలు విశ్వాసము | వాక్యము స్థిరపరచు బడుట | క్రైస్తవుడు సంఘము రాజ్యము |

ఆసక్తిగలవారు సంప్రదించండి. ఏ ప్రాంత వాసులైనా నేర్చుకొనవచ్చు.
నేర్చుకోగోరినవారు సమయమును సంపూర్తిగా వినియోగించవలెను. ఉచితముగానే నేర్చుకొనవచ్చు.
గ్రంథము, నోట్సు మీవే. ఇచ్చట ఇవ్వబడవు.
ప్రతి అభ్యర్థి ఒక రోజుకి సుమారు 6గం॥ నుంచి 9గం॥ల సమయాన్ని కేటాయించాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి భోజన సదుపాయం మరియు ట్రావెలింగ్ ఇవ్వబడును.



వాక్యోపదేశకులు :
బ్రదర్ డి.వి.ఎస్.ప్రకాష్
(క్రీస్తు సంఘ సువార్తికులు), అనకాపల్లి, విశాఖజిల్లా.
సెల్ : 8985645674, 9505497347.

సమయము :
ఉ॥ 9 -12గం॥ల వరకు
మ॥ 2 - 5గం॥ల వరకు
సా॥ 6 - 9గం॥ల వరకు

"సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి" (ఎఫెసీ 3:8-11)

# ప్రార్థనల్లో ప్రసంగాలు!

## దేవునికే బోధలు చేస్తున్న ప్రార్థనా వీరులు!

ఈ జాడ్యం ఎవరు మొదలుపెట్టారోగాని చాలా బలంగా పాకింది. ప్రార్థన అనేసరికి ఇక దేవునికి భయం మొదలైయ్యే విధాన భయంకరంగా ప్రార్థనలు చేస్తారు. దేవుడు ఎంతో శ్రమపడి కొన్ని వందల యేండ్లుగా వ్రాయించి, భద్రపరచి మన చేతికి బైబిల్ రూపంలో ఇస్తే... ఆ బైబిల్లో ఉన్న మాటలను దేవునికే గుర్తుచేస్తూ ఖండితంగా ప్రార్థనలు జరిగిస్తారు. ప్రార్థన చేయించుకుంటున్నవారు ఎలాంటివారో పూర్తిగా తెలుసుకోకుండా అబ్రహాము, దావీదును దీవించినట్లు సమృద్ధిగా దీవించమంటూ ఆర్డర్లు వేసేస్తుంటారు. ఇది ఎంత దౌర్భాగ్యం. అబ్రహాము దావీదులు జీవించిన జీవితం ప్రార్థనలు చేయించుకుంటున్నవారు జీవించారా లేదా అని కనీసం ఆలోచించరు. వీరేం ప్రార్థనావీరులు? వీరికి దేవుడు అర్ధమయ్యారా? మనకు రక్షణ యేసుక్రీస్తు ద్వారా వచ్చింది కదా. యేసుక్రీస్తు జీవించినట్లు వీరూ జీవించేట్లు అనుగ్రహించు ప్రభువా అని చేయెచ్చుకదా! చేయరు. ఎందుకంటే యేసుక్రీస్తు తన జీవితంలో ఎప్పుడూ ధనవంతుడిగా గాని, ఈలోక రాజుగా గాని చలామణి కాలేదు. అయ్యేందుకు ప్రయత్నించనూలేదు. మన నిమిత్తం అనేక శ్రమలను, బాధలను అనుభవించారు. ఒకవేళ అలా చేస్తే వారు వీరికి చేయి తడపరన్న భయం. ఇది దేవునికి అనుకూలమైనదికాదు. దేవుని ద్వారా నడిపింపబడినవారు ఒక్కొక్కరు ఒక్కోలా బ్రతికారు. దేవుడు కూడా అదే కోరుకుంటారు. ఒకరిని అనుకరించే వారిని దేవుడు ఉపేక్షించరు. అలాంటప్పుడు వీరు చేస్తున్న ప్రార్థనలు ఇంకేం నెరవేరుతాయి. ఒకసారి ఆలోచించండి. దేవునిలో ఎవరి జీవితాలు వారివి. ఎవరికి వారే ప్రత్యేకులు. ఆ జీవితంలో ఎదుగుటకు సహాయమడగాలే గాని ఇలా ఒకరితో పోల్చుకుంటూ మేము అలానే అయిపోవాలని ప్రార్థనలు చేయుట దేవునికి వ్యతిరేకం. ఒకవేళ చేసినా అలా అవరు సరికదా ఉన్నవాటిని దేవుడు తీసేస్తారు. ఇది గుర్తించి ఇకనైనా ఈ జాఢ్యాన్ని వీడాలని కోరుకుంటూ.... – ప్రేమతో వై.ఎల్. రవిరాజు


CHRISTAVA NESTAM.COM



Search, associate and strengthen

క్రైస్తవ సహోదరుని కలుసుకునే వేదిక; వెబ్‌సైట్ లిస్టింగ్ కొరకు ఒక సాంఘిక ప్రసారమాధ్యం

*Search Christian friend using the websiteknow the address of listed Christian people by simply calling or messaging below Number @ 8885055999*



Make your service Accessible /Visible to everyone by listing it in
www.christavanestam.com
and Create your own page to reach others. You can keep your Videos, Services, Google Map, Photos, Messages



కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్
సెల్ : 7075000019

# విశ్వాసులా.. హిస్టీరియా వ్యాధిగ్రస్తులా?!

పరిశుద్ధాత్మంటూ చాలామంది విశ్వాసులు ఇష్టానుసారంగా ఊగుట చూస్తున్నాం. దీనిపై ఇతరులు ఎన్నో రకాలుగా ఎగతాళి చేస్తుండుటా వింటున్నాం. క్రైస్తవులంటే హిస్టీరియా వ్యాధిగ్రస్తులు కాదు.. కారాదు! దుష్ట బోధకుల్లారా, మీ బ్రతుకుతెరువుకోసం విశ్వాసుల్ని అలా మార్చకండి. ఎల్లప్పుడు సంతోషంగా ఉండుట ముందుగా మీరు నేర్చుకోండి.. వారికి నేర్పండి. ఇది బైబిలు చెప్పిన సత్యము!

పై మాటల్లో చెప్పబడేట్లున్న బోధకులుంటారా? అన్న సందేహం ఇంకా ఎవరికైనా వస్తే తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో చూడగలరు.. చదువగలరు. అందుకు సంబంధించిన వివరణలు, ఆ యా బోధకుల ఫొటోలతోసహా ప్రచురించగలం. అట్టి బోధకుల్లో చాలామంది రుమాళ్లు, ప్రార్థన చేసేందుకు చాపలు, కొబ్బరినూనె డబ్బాలు అమ్మే వ్యాపారాల్లో సిద్ధహస్తులు. – బ్రదర్ వైకెయార్



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.